

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 18 | ఫిబ్రవరి | 2026 | పేజీలు : 21


## ఐదు మున్సిపాలిటీల పై

# కాంగ్రెస్ హవా



తొర్రూరు, డోర్నకల్ లో ప్రమాణస్వీకారం చేసిన చైర్మన్, వైస్ చైర్మన్లు

తొర్రూరులో ఉద్రిక్తత

అష్టదిగ్బంధం చేసిన పోలీసులు

**మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 17మేజర్ న్యూస్):** జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలపై కాంగ్రెస్ హవా కొనసాగింది. ఈనెల 11న మున్సిపల్ ఎన్నికలు జరగగా,13న వెలువడిన ఫలితాలలో మహబూబాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ 13,టిఆర్ఎస్ 11, బిజెపి 1,సిపిఎం 3, సిపిఐ 3, ఇండిపెండెంట్లు 5 స్థానాల్లో గెలుపొందారు. అయినప్పటికీ ఇండిపెండెంట్, సిపిఎం మద్దతుతో కాంగ్రెస్ చైర్మన్ కైవసం మిగతా 2లో..



# హస్తగతం

**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ :** వాయిదా పడిన మూడు మున్సిపాలిటీల్లోనూ కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగుర వేసింది. మంగళవారం జనగామ, తొర్రూర్ లో డ్రాపద్ధతి లో నిర్వహించగా రెండు చైర్మన్ పదవులు కాంగ్రెస్ పార్టీ ఖాతాలోనే చేరాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ లకు బలాబలాలు సమానంగా ఉండటంతో అధికారలు డ్రా తీశారు. లాట రీలో కాంగ్రెస్ కు చెందిన చైర్మన్ అభ్యర్థుల పేర్లు రావడంతో ఆ రెండు మున్సిపాలిటీలో హస్తగత మయ్యాయి. తొర్రూర్ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ ద క్కించుకోగా జనగామలో మాత్రం వైస్ చైర్మన్ పదవి బీఆర్ఎస్ కు దక్కింది. డోర్నకల్ లో పరోక్ష పద్ధతిలో కాంగ్రెస్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు కాంగ్రెస్ కు దక్కాయి.

మూడు మున్సిపాలిటీల్లో నూ పై చేయి

జనగామ, తొర్రూర్ లో డ్రా పద్ధతి లో రెండు మున్సిపాలిటీలు కాంగ్రెస్ కే

డోర్నకల్ లో పరోక్ష పద్ధతిలో చైర్మన్, వైస్ చైర్మన్ హస్తగతం

జనగామ, తొర్రూర్, డోర్నకల్ లో కాంగ్రెస్ విజయకేతనం

## గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర కీలకం

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

గ్రామపంచాయతీల నిర్వహణకు 500 కోట్ల రూపాయల నిధులు మంజూరు

సర్పంచ్ ల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క

2 లో



## రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దిన కేసీఆర్

ఎమ్మెల్యే కడియం శ్రీహరి పెళ్లి బీఆర్ఎస్ తో, కాపురం కాంగ్రెస్ తో

ఏ పార్టీలో ఉన్నాడో దైర్యంగా చెప్పుకోలేని దుస్థితిలో కడియం శ్రీహరి

మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీకి 10 శాతం ఓట్ల తేడానే

బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య

6 లో



## డ్రా పద్ధతిలో చైర్మన్, వైస్ చైర్మన్ పీఠాన్ని దక్కించుకున్న కాంగ్రెస్



2 లో

## నాగేంద్రునికి భౌమ అమావాస్య పూజలు



6 లో



5 లో

## రాజకీయాల్లో ఉండాలా... వద్దా

కన్నీరు పెట్టుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

అక్రమ అరెస్టులతో భయాందోళనలు కల్పిస్తున్నారు

పోలీస్ స్టేషన్లో కన్నీటి పర్యంతమైన ఎర్రబెల్లి

మద్దతుగా మాజీ ఎంపీ కవిత, మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

# ఐదు మున్సిపాలిటీలపై
# కాంగ్రెస్ హవా



## డ్రా పద్ధతిలో చైర్మన్, వైస్ చైర్మన్ పీఠాన్ని దక్కించుకున్న కాంగ్రెస్



తొర్రూర్ ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ (సూర్య) : స్థానిక మున్సిపల్ కేంద్రంలో చైర్మన్ వైస్ చైర్మన్ ఎంపిక ఉత్కంఠ భరితంగా కొనసాగింది. మున్సిపల్ చైర్మన్ ఎంపిక ఓటింగ్ లో బిఆర్ఎస్ కాంగ్రెస్ సరి సమానంగా ఓటు వేయడంతో, తదుపరి, అధికారులు డ్రా పద్ధతిని నిర్వహించారు. డ్రా పద్ధతి లో కాంగ్రెస్ పార్టీ రెండో వార్డ్ కౌన్సిలర్ అయిన తూనం శ్రావణ్ కు చైర్మన్ పీఠం దక్కింది. వైస్ చైర్మన్ గా సోమ రజిని పదవి దక్కించుకుంది. గత రెండు రోజులుగా పోలీసు బందోబస్తు మధ్య ఉత్కంఠ భరితంగా సాగిన ఈ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపిక ఉత్కంఠతకు డ్రా పద్ధతి ద్వారా అధికారులు తెరదించారు. అనంతరం తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ గా ఎంపికైన, తూనం శ్రావణ్ ప్రమాణ స్వీకారం చేశారు. వైస్ చైర్మన్ గా సోమ రజిని ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మున్సిపల్ చైర్మన్ ,వైస్ చైర్మన్ పదవులు దక్కడం మా అదృష్టంగా భావిస్తున్నామని, మా ఎంపికకు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య కు కృతజ్ఞతలు తెలిపారు. మాకు వరించిన ఈ పదవులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా పనిచేసే, ప్రజలకు సేవలు అందిస్తామని తెలిపారు. అదేవిధంగా తొర్రూరు పట్టణ ప్రజలకు, తనను గెలిపించిన వార్డు ప్రజలకు జీవితమంతా రుణపడి ఉంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు, చాపల బాపు రెడ్డి, ముద్దసాని సురేష్, జాటోత్ బద్రు నాయక్, పెదగాని కళావతి, బసనబోయిన ఐలమ్మ పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి..

చేసుకుంది.కేసముద్రం కాంగ్రెస్ 8, బిఆర్ ఎస్ 8 స్థానాలు రావడం వలన హంగు ఏర్పడింది అయినప్పటికీ ఎంపీ బలరాముడు ఓటుతో అక్కడ కాంగ్రెస్ చైర్మన్, వైస్ చైర్మన్ పీఠం దక్కించుకున్నారు.మరిపెడ మున్సిపాలిటీ లో కాంగ్రెస్ 8, బిఆర్ ఎస్ 6, ఇండిపెండెంట్లు 1 స్థానాల్లో గెలుపొందగా ప్రభుత్వం విప్ రామచంద్రనాయక్ అండతో అక్కడ కూడా కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పీఠం కైవసం చేసుకుంది. ఇలా ఉండగా డోర్నకల్, తొర్రూరు మున్సిపాలిటీలలో చైర్మన్ ,వైస్ చైర్మన్ అనివార్య కారణాలవల్ల వాయిదా వేశారు. మంగళవారం జరిగిన తొర్రూరు, డోర్నకల్ మున్సిపాలిటీ లలో సైతం కాంగ్రెస్ జెండా ఎగురవేసింది.డోర్నకల్ లో కాంగ్రెస్ 11,బిఆర్ ఎస్,4 స్థానాల్లో గెలుపొందారు. తొర్రూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ 7, టిఆర్ఎస్ పార్టీ9 స్థానాలు గెలుచుకున్నప్పటికి కాంగ్రెస్ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,ఎంపి కడియం కావ్య ఓట్లు తో 9 స్థానాలు కాంగ్రెస్, బిఆర్ ఎస్ కు 9 రావడంతో హంగు ఏర్పడింది. ఎన్నికల అధికారులు డ్రా తీయడంతో డ్రాలో కూడా హస్తం విజయం సాధించింది. చైర్మన్ గా తోనం శ్రవణ్, వైస్ చైర్మన్ గా సోమ రజిని ఎన్నికైనారు.

### అష్టదిగ్బంధంలో తొర్రూరు...
### ఎస్పీ డాక్టర్ శబరిష్ ఆధ్వర్యంలో పోలీసుల భారీ బందోబస్తు..







ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికలు జరిగినప్పటికీ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికలు టిఆర్ఎస్ కాంగ్రెస్ మధ్యం యుద్ధ వాతావరణం నెలకొనడంతో ఎన్నికల అధికారులు మరుసటి రోజుకు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను వాయిదా వేశారు. దీంతో మంగళవారం చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక జరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ ప్రత్యేక చొరవ తీసుకొని భారీ బందోబస్తు మున్సిపాలిటీ అష్టాదిగ్బందం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తుగా భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, డ్రా పద్ధతిలో చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికలు నిర్వహించారు. ఏది ఏమైనప్పటికీ తొర్రూరు మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రశాంత వాతావరణంలో జరిగింది.



# గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర కీలకం



ములుగు, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 17 (మేజర్ న్యూస్) : గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర కీలకంగా ఉంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. మంగళవారం ములుగు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నూతనంగా ఎన్నికైన ములుగు, వెంకటాపూర్, మల్లంపల్లి, గోవిందరావుపేట 4 మండలాల సర్పంచ్ లకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమ ప్రారంభానికి మంత్రి దనసరి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో ఏర్పాటు చేసిన వర్మీ కంపోస్ట్ తయారీ, తడి చెత్త పొడి చెత్త నిర్వహణ స్టాల్ లను మంత్రి పరిశీలించారు. అనంతరం ములుగు,మల్లంపల్లి మండలకు చెందిన 75 మంది లబ్ధిదారులకు మంత్రి సీతక్క కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని, గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సర్పంచుల పాత్ర కీలకంగా ఉంటుందని, నూతనంగా ఎన్నికైన సర్పంచులకు



పంచాయతీ రాజ్ చట్టం పై తప్పనిసరిగా అవగాహన ఉండాలని, పాలకులుగా ఉంటూ సేవకులుగా ప్రజలకు సేవ చేయాలని అన్నారు.గ్రామాల లో మహిళలు



ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూడాలని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే నిధులకు అందరికీ ఉపయోగపడే పనులకు ఖర్చు చేయాలని,గ్రామ అభివృద్ధి పై పాలక మండలి ఆధ్వర్యం లో గ్రామ సభలు నిర్వహించాలని, ఉపాధి హామీ పథకం లో కార్మికుల సంఖ్య పెంచేలా చూడాలని అన్నారు.సుమారు 500 కోట్ల రూపాయల నిధులను గ్రామ పంచాయతీ లకు అందించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలకు ఎలాంటి మౌలిక వసతులు కల్పించాలి అనే అంశాల పై ప్రత్యేక బృందాలతో సర్వే నిర్వహించడం జరుగుతుందని, సర్పంచులకు మరిన్ని అదనపు బాధ్యతలు కల్పించి బాల్యవివాహాల



నిర్మూలన, గ్రామాలలోని అత్యంత పేదరిక లో ఉన్న వారిని గుర్తించడం,మహిళ సంఘాలను ప్రోత్సహించడం, అభివృద్ధి పై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. శిక్షణ తరగతులకు విచ్చేసిన నూతన సర్పంచులకు పంచాయతీ రాజ్ చట్టం గూర్చి ,అదేవిధంగా సర్పంచుల విధులు వారి బాధ్యతలపై ఐదు రోజుల పాటు స్పష్టమైన అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంధాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి జిల్లా పంచాయతీ అధికారి, ఆత్మ కమిటీ చైర్మన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

### ముఖ్యఅతిథిగా విచ్చేసిన బడే నాగజ్యోతి

ఏటూరునాగారం, ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర సాధకుడు, బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) గారి జన్మదిన వేడుకలు ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి గారు ముఖ్యఅతిథిగా విచ్చేసి సేవా కార్యక్రమాలను ప్రారంభించారు ఏటూరునాగారం మండల పార్టీ అధ్యక్షులు గడ దాసు సునీల్ కుమార్ మరియు పట్టణ అధ్యక్షులు ఎండి ఖాజా పాషా సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి.స్థానిక పార్టీ కార్యాలయంలో ముఖ్యఅతిథి బడే నాగజ్యోతి మండల మరియు పట్టణ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, ఎండి ఖాజా పాషా కలిసి కేక్ కట్ చేసి కేసీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్యకర్తలు 'కేసీఆర్ వర్ధిల్లాలి' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసారు.తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని ఏటూరునాగారం బి.ఆర్.ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏటూరు నాగారం మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి 20 యూనిట్ల బ్లడ్ జరిగింది. ఈ రక్తదాన కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మ.మల్లారెడ్డి,పట్టణ అధ్యక్షుడు





ఎండి.ఖాజాపాషా,కర్ర. రవీందర్,మాధరి.రాంబాబు, యాలం.దేవేందర్, పోరిక.సరిత–శ్రీనివాసు, ఈసం.సాయికుమార్, చిక్క. అశోక్, కామండ్ల. మహేందర్, తుమ్మ.విష్ణుతేజరెడ్డి, ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్.పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు గడదాసు.సునీల్ కుమార్, దన్నపనేని.కిరణ్,బెదిక రమేష్,కాళ్ల రామకృష్ణ, పెంచికల.లక్ష్మీనారాయణ,కొండగొర్ల. తిరుపతి, తరుణ్, తాటి.జస్వంత్, మొగిలి.శ్రీనివాస్ రెడ్డి,సూడిది. లక్ష్మీనరసయ్య, మరియు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ.. 'తెలంగాణను అభివృద్ధి పథంలో నిలిపిన అపర భగీరథుడు కేసీఆర్ గారు. ఏటూరునాగారం లాంటి ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారు' అని కొనియాడారు.మండల అధ్యక్షులు గడ దాసు సునీల్ కుమార్ మరియు పట్టణ అధ్యక్షులు ఎండి ఖాజా పాషా మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం మండల, పట్టణ కమిటీ సభ్యులు, వివిధ విభాగాల నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర కారణజన్ముడు మాజీ సీఎం కేసీఆర్

### బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి

### కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించిన ములుగు బీఆర్ఎస్ నాయకులు

ములుగు క్రైమ్, ఫిబ్రవరి 17: (మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర ములుగు మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో కెసిఆర్ వేడుకకు ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి హాజరై కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.తదనంతరం ములుగు ఆసుపత్రి లో పండ్ల పంపిణీ చేయడంతో పాటు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ





గ్రామ పంచాయతీగా ఉన్న ములుగు నీ జిల్లా చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో ములుగు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము రమేష్ రెడ్డి, జిల్లా నాయకులు వేములపల్లి భిక్షపతి దొడ్డిపెల్లి రఘుపతి ఆకుతోట చంద్రమౌళి, కాకీ పురుషోత్తం బేతి సతీష్ పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్ ములుగు మున్సిపాలిటీ కౌన్సిలర్లు బైకని సునీత ఓదెలు గోనెల భారత్ రేసోజు పద్మ వేణుచారి బైకని అనూష సాగర్ సర్పంచులు భూక్యా అమర్ సింగ్ రమేష్ ఉప సర్పంచ్ అన్న తిరుపతి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గరిగ రఘు ముంజల బిక్షపతి కొల్ల వెంకన్న, పైడిమల్ల భాస్కర్ మాదం సాగర్ నాజర్ ఖాన్ అంకుస్ యూనిస్, బి ఆర్ ఎస్ వి జిల్లా ఇంచార్జి కొనుకటి ప్రశాంత్ కొమరం సిద్దు రాజేష్ కుమార్ పాడియా చంటి శివ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## చికిత్స నిమిత్తం ఎల్ఓసి అందజేత

### అండగా నిలిచిన మంత్రి శ్రీధర్ బాబు కు

### బాదిత కుటుంబ సభ్యుల కృతజ్ఞతలు

మల్హార్, ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ సూర్య : మంథని నియోజకవర్గం లోని మల్హార్ రావు మండలం రుద్రారం గ్రామానికి చెందిన తాళం విమల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చికిత్స ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం కోసం తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు తెలపడంతో వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ 2,50,000 ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. మంజూరైన ఎల్ఓసిని మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు వ్యక్తిగత సహాయకులు బాదిత కుటుంబానికి మంగళవారం హైదరాబాద్ క్యాంపు కార్యాలయంలో అందజేశారు. చికిత్స కోసం 2,50,000 వేల ఎల్ఓసి మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కు బాదిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.



## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

### కొనయమాకులలో పండ్లు పంపిణీ చేసిన బి.ఆర్.ఎస్ శ్రేణులు

గీసుగొండ ఫిబ్రవరి మేజర్ న్యూస్ (సూర్య): నాలుగుకోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను సాకారం చేసిన ఘనత బీఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని మాజీ జడ్పీటీసీ పోలీస్ ధర్మారావ్ అన్నారు.మంగళవారం కొనయమాకుల క్రాస్ వద్ద కేసీఆర్ జన్మదిన వేడుకలు ఆ పార్టీ శ్రేణులు,కార్యకర్తలు ఘనంగా జరుపుకొని సంబరాలు చేసుకున్నారు.కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో నాయకులు చల్లా వేణుగోపాల్ రెడ్డి, ముంత రాజయ్య యాదవ్,తిరుపతి రెడ్డి,పసుల రాజేందర్,రవీందర్,సిరీసే శ్రీకాంత్,మంద రాజేందర్,మార్గం కుమారస్వామి,ఎండి జహీర్,డోలే రమేష్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



జఫర్ ఘడ్, ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ సూర్య: మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 73వ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జఫర్ ఘడ్ ఉపసర్పంచ్ కొత్వాల్ కుమార్ గ్రామ శాఖ అధ్యక్షులతో కలిసి కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు హోర్నికలు కృషిచేసి తెలంగాణ సాధన అనంతరం తెలంగాణ అభివృద్ధికి తెలంగాణ ప్రజల అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేశాడని వారు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజలకే కాకుండా దేశ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని మరింత ఉన్నతమైన పదవులు అధిష్టించాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ1 సింగారపు శ్రీధర్, గ్రామ శాఖ 2 ఇల్లందుల రాజు మాజీ కోఆప్షన్ నెంబర్ నజీర్, మాజీ మార్కెట్ డైరెక్టర్ తాటికాయల వరుణ్, మాజీ నరసింహస్వామి దేవస్థాన డైరెక్టర్ మామిండ్లపల్లి బ్రహ్మం,వార్డు సభ్యులు ఓం ప్రకాష్, రాజ్ కుమార్, యాకుబ్ పాషా, గౌసియా బేగం, లత,, కార్యకర్తలు సంపత్, సంతోష్, యాకనాథం, బాబు, కొమురయ్య, సత్తయ్య, కొత్వాల సతీష్, వేణు, సాంబరాజు, యాకరాజు, పరశురాములు, నాగరాజు, బొడ్డు నరేందర్, శ్యామ్, టిఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్చార్జ్ కాటా కృష్ణ టిఆర్ఎస్ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజనం పై కలెక్టర్ సీరియస్



బియ్యంలో పురుగులు ఉండటంపై ఆగ్రహం

విద్యారులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

పదిలో 100 శాతం ఫలితాలు సాధించాలి

జిల్లా కలెక్టర్ డా.సత్య శారద

ఎలుకుర్తి హవేలీ లోని ప్రైమరీ,హైస్కూల్ ను తనిఖీ చేసిన కలెక్టర్,డీఈఓ

ప్రైమరీ పాఠశాల హెచ్ఎం కు షోకాజు నోటీసులు







గీసుగొండ ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ డా.సత్యాశారద తెలిపారు.మంగళవారం ఆరేపల్లిలోని అంగన్వాడి పాఠశాల ఫ్రెండ్లీ చైల్ స్కూల్ గా ఎన్నికైనందున అంగన్వాడి సెంటర్ ను ఆమె సందర్శించారు.అనంతరం ఎలకుర్తి హవేలీలోని ప్రైమరీ,హై స్కూల్ పాఠశాలను ఆమె తనిఖీ చేశారు.పాఠశాలలో మధ్యాహ్న భోజన తీరును పరిశీలించారు.బియ్యంలో పురుగులు ఉండటం,విద్యార్థులకు సరిపడా భోజనం అందించకపోవడం, బోజనానికి సరిపడా కూర పెట్టకపోవడం పట్ల ఆమె ఆగ్రహించారు.పాఠశాల ఆవరణ అపరిశుభ్రంగా ఉందని వెంటనే క్లీన్ చేయించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం కు షోకాజు నోటీసులు అందచేయాలని ఎంఈఓ కు సూచించారు.అనంతరం ఆమె పదవ తరగతి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు,తరగతి గదులను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతిలో 100 శాతం ఫలితాలు సాధించాలని,సమయాన్ని వృధా చేయకుండా చదువుపై దృష్టి సారించాలని అన్నారు.ఎలుకుర్తి గ్రామం ఫ్రెండ్లీ చైల్ పాఠశాలగా ఎన్నికైనందున పనిరుపయోగంగా ఉన్న నిధులను సేకరించి పాఠశాల అభివృద్ధికి కేటాయించి అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీఈఓ రామ్ రెడ్డి,డిస్టిక్ పంచాయతీరాజ్ అధికారిణి కల్పన, వరంగల్ జిల్లా డీఈఓ రంగయ్య నాయుడు,ఏఎంఓ సుజన్ తేజ,ఎంఈఓ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి





హనుమకొండ , ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ సూర్య: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్ ) మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ., ఏ.ఈ.ఆర్.ఓ లతో ప్రత్యేక సమగ్ర సవరణకు ముందుగా చేపట్టిన మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఇందుకు గాను గ్రామ పాలన అధికారులు, ఇతర అధికారులను బూత్ స్థాయి అధికారులకు మ్యాపింగ్ లో సహాయకులుగా నియమించి మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి వారి పార్టీ నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, ఏ ఈ ఆర్ ఓ లు వారికి మ్యాపింగ్ చేయడంలో సహాయ సహకారాలు అందించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జరిగేలా పకడ్బందీగా ప్రక్రియ చేయాలని తెలిపారు.బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని, పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, హనుమకొండ పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె.నారాయణ, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, పరకాల, హనుమకొండ, కాజీపేట తహసీల్దార్లు విజయలక్ష్మి, రవీందర్ రెడ్డి, రాజు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో రెజోనెన్స్ విజయ భేరి

అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు

విద్యార్థులను వారి తల్లిదండ్రులను సత్కరించిన

కళాశాల యాజమాన్యం



వరంగల్ ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ (సూర్య)నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తాజాగా ప్రకటించిన జె.ఈ.ఈ మెయిన్-2026 సెషన్-1ఫలితాల్లో వరంగల్ రెజోనెన్స్ కళాశాల విద్యార్థులు విజయదుందుభి మోగించారు. ఈ సందర్భం గా కళాశాల చైర్మన్ లెక్కల రాజిరెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన13 మంది విద్యార్థులు 99 కంటే ఎక్కువ పర్సంటైల్ సాధించారని తెలిపారు. 69 మంది విద్యార్థులు 95 పర్సంటైల్ పైన,141 మంది విద్యార్థులు 90 పర్సంటైల్ కి పైన స్కోర్ సాధించి ఎప్పటిలాగే రెజోనెన్స్ సత్తా చాటారు.బి. సాకేత్ రెడ్డి (260310653522) 99.93 పర్సంటైల్, ఎన్. నాగ చైతన్య (260310339623)99.78 పర్సంటైల్, పి.కార్తికేయ (260310124476)99.76 పర్సంటైల్, ఎ.రితిక (260310041885) 99.73 పర్సంటైల్, యం.సాయి కౌశిక్ (260310386378)99.70 పర్సంటైల్,జె. హర్షిత్ (260310757255)99.68 పర్సంటైల్, వై. సాత్విక (260310124456 99.65 పర్సంటైల్, యం.డి అషర్ ఇక్బాల్ (260310405614)99.36 పర్సంటైల్, ఆర్.జయంత్ (260310262227) 99.34 పర్సంటైల్, సి. హెచ్. సాయి వర్షిత్ (260310128622 99.21 పర్సంటైల్, జి.వర్ధిని (260310129007) 99.18 పర్సంటైల్, ఎస్.ఆకర్ష్ (260310009384)99.15 పర్సంటైల్,యం.సాత్విక్ రెడ్డి (260310791306) 99.02 పర్సంటైల్ సాధించారు. వీరే కాకుండా చాలా మంది రెజోనెన్స్ వరంగల్ విద్యార్థులు జె.ఇ.ఇ. అడ్వాన్స్డ్ పరీక్ష అర్హత పొందటానికి అవసరమైన పర్సంటైల్ తో పాటు ప్రతిష్టాత్మక యన్.ఐ.టిలలో సీట్లు సాధించాడానికి కావాల్సిన పర్సంటైల్ సాధించారని రెజోనెన్స్ వరంగల్ విద్యాసంస్థల చైర్మన్ లెక్కల రాజిరెడ్డి తెలిపారు. ఘన విజయం వెనుక తమ విద్యార్థుల నిరంతర కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం,తమ ఫ్యాకల్టీ బోధన సామర్థ్యం మరియు విద్యార్థుల పట్ల శ్రద్ధ దాగి ఉన్నాయని అభిప్రాయపడ్డారు. అత్యధిక పర్సంటైల్ సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మాట్లాడుతూ రెజోనెన్స్ యాజమాన్యం మరియు ఫ్యాకల్టీ అహర్నిశలు తమ వెంటే ఉండి తమకోసం శ్రమించి తాము విజయం సాధించేటా ప్రోత్సాహించారని తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన అభినందన సభలో అత్యుత్తమ పర్సంటైల్ సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను రెజోనెన్స్ యాజమాన్యం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డైరెక్టర్స్ లెక్కల మహేందర్ రెడ్డి, మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి, సి.ఎ.ఒ.లెక్కల రమ్యారాజి రెడ్డి, అకడమిక్ డీన్ బి.యస్. గోపాలరావు, కళాశాలల ప్రిన్సిపల్స్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలి

## రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ సూర్య: ప్రత్యేక సమగ్రత సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోల్ అధికారి కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు , కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మండల అధికారులు, తహసిల్దార్లతో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ ఓటరు జాబితాను ఎ, బి, సి, డి కేటగిరీలుగా మ్యాపింగ్ చేయాలని, బూత్ స్థాయి అధికారుల ఖాళీలను భర్తీ చేయాలని, బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి సమాచారం సేకరించాలని తెలిపారు. రాజకీయ పార్టీల నుండి బూత్ స్థాయి ఏజెంట్ల జాబితా సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఇందుకు గాను గ్రామ పాలన అధికారులు, ఇతర అధికారులను బూత్ స్థాయి అధికారులకు మ్యాపింగ్ లో సహాయకులుగా నియమించి మ్యాపింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యాలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి వారి పార్టీ నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, ఏఈఆర్ఓ లు వారికి మ్యాపింగ్ చేయడంలో సహాయ సహకారాలు అందించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జరిగేలా పకడ్బందీగా ప్రక్రియ చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని, పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని తెలిపారు. వీసీ లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, తహసీల్దార్‌లు తదితరులు పాల్గొన్నారు.






## జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో
# వేదాంతు విజయదుందుభి



హనుమకొండ, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ సూర్య: ఇటీవల విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో రాంనగర్ లోని వేదాంతు లెర్నింగ్ సెంటర్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచారు. అందులో భాగంగా శివసాయి 94.8 పర్సంటైల్ , సాత్విక్ రామ్ 91.2 , నందిని 83.9 పర్సెంటైల్ సాధించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఐలి కర్ణాకర్ గౌడ్ విద్యార్థులను అభినందించి, సత్కరించి, మాట్లాడుతూ, వరంగల్ జిల్లాలోనే టాప్ జేఈఈ ఉపాధ్యా యులు వేదాంతు లెర్నింగ్ సెంటర్ లో ఉన్నారని, ప్రతీ విద్యార్థి దీన్ని సద్వినియోగం చేసుకుని ముందు ముందు అన్ని పోటీ పరీక్షల్లో రాణించి విజయాల్ని అందుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమం లో మేనేజర్ పూర్ణ చందర్ గౌడ్ ,రాజు,సునిల్ కుమార్ ,బ్రాంచ్ హెడ్ సోమేశ్వర్ రావు, బ్రాంచ్ అకాడమిక్ హెడ్ పూర్ణచందర్,ఫిజికల్ డైరెక్టర్ రాధాకృష్ణ,సిబ్బంది రాజేష్,కోటి,చందు,తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో ఉండాలా... వద్దా

## కన్నీరు పెట్టుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి
## ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
## మద్దతుగా మాజీ ఎంపీ కవిత, మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్







నర్సింహులపేట, ఫిబ్రవరి 17 సూర్య మేజర్ న్యూస్. ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, అక్రమ అరెస్టులతో భయాందోళనలు కల్పిస్తున్నారని పోలీస్ స్టేషన్లో ఎర్రబెల్లి కంటతడి పెట్టారు. తనతో పాటు మాజీ ఎంపీ కవిత, మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ను తొర్రూర్ లోని అక్రమంగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేయడమేనని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి దుర్మార్గపు పాలనలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం దురదృష్టకరమన్నారు. తొర్రూర్ మున్సిపల్ ఎన్నికల ఉద్రిక్తతల నేపథ్యంలో ఆయనను మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల పోలీస్ స్టేషన్కు తరలించగా, బీఆర్ఎస్ శ్రేణులు భారీగా చేరుకుని పోలీస్ వాహనాన్ని అడ్డగించి నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు కార్యకర్తలను చెదరగొట్టి ఆయనను స్టేషన్కు తరలించారు. అక్రమ అరెస్టులను నిరసిస్తూ ప్రభుత్వంపై ఎర్రబెల్లి విరుచుకుపడ్డారు. వరంగల్ ఎంపీ కడియం కావ్యకు వరంగల్ కమిషనరేట్లో ఓటు హక్కు ఉందని, అక్కడే వినియోగిస్తానని కమిషనర్కు రాసిన లేఖలో పేర్కొన్నారని తెలిపారు. అలాంటప్పుడు తొర్రూర్లో ఎలా వినియోగించుకుంటారని ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తమకు మెజార్టీ ఇచ్చినా, టాస్ ప్రక్రియలో కూడా మోసం చేశారని ఆరోపించారు. తమను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు. తొర్రూర్లో తమకు ఇల్లు, పార్టీ కార్యాలయం ఉన్నాయని, అయినప్పటికీ అక్రమ అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. మాజీ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలనలో కూడా ఇలాంటి మోసాలు చూడలేదన్నారు. కుటుంబ సభ్యులను కూడా పోలీస్ స్టేషన్లో పెట్టడం బాధాకరమన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజకీయాల్లో కొనసాగాలా, తప్పుకోవాలా అన్న భావన కలుగుతోందని కంటతడి పెట్టారు.సర్పంచులు, ఎంపీటీసీలను అధిక సంఖ్యలో గెలిపించానని, మున్సిపల్ ఎన్నికల్లో కూడా మెజార్టీ తీసుకొచ్చానని, కార్యకర్తల కష్టాలు చూస్తుంటే వారికి ఏమి సమాధానం చెప్పాలనే బాధ కలుగుతోందన్నారు.ఈ సందర్భంగా ఆయనకు మద్దతుగా మానుకోట మాజీ ఎంపీ కవిత, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మైదం దేవేందర్, టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కుంభం సుధీర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు గుగులోత్ రవి నాయక్, కొమ్ములవంచ మాజీ సర్పంచ్ దాసరోజు వెంకటేశ్వర్లు, దంతాలపల్లి నాయకులు ఓలాద్రి మల్లారెడ్డి, బండి రమేష్, కొండబత్తిని జగదీష్,బిక్షం రెడ్డి, వెంకన్న, సురేష్, అనిల్, మధు, శ్రీశైలం,తదితరులు బిఆర్ఎస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.







# రాష్ట్రాన్నిదేశంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దిన కేసీఆర్



**ఎమ్మెల్యే కడియం శ్రీహరి పెళ్లి బీఆర్ఎస్ తో కాపురం కాంగ్రెస్ తో**

**ఏ పార్టీలో ఉన్నాడో ధైర్యంగా చెప్పుకోలేని దుస్థితిలో కడియం శ్రీహరి**

**మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి**

**కాంగ్రెస్ పార్టీకి 10 శాతం ఓట్ల తేడానే**

**బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య**

స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి17,మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శవంతంగా దిద్దిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందని బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు.మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా మంగళవారంస్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రం లో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే రాజయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసి కేసీఆర్ చిత్రపటానికి పూలాభిషేకం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో రాజయ్య మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత తెలంగాణ సాధన కోసం చావు నోట్లో తలపెట్టి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి తెలంగాణను సాధించిన కెసిఆర్ ఉద్యమకారుడని పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పదవి నిర్వహించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని కొనియాడారు.మోసపూరిత మాటలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి రైతులను ప్రజలను మహిళలను మోసం చేశారని విమర్శించారు. కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇవ్వలేదని, విద్యార్థినీలకు స్కూటీ కొనివ్వ లేదు, రైతు భరోసాలు పెంచలేదు, వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు ఆసరా పెన్షన్లు పెంచలేదని మండిపడ్డారు. గద్దనెక్కిన రెండు సంవత్సరాలు దాటిన ఇప్పటివరకు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. వచ్చే జనరల్ ఎన్నికలలో కేసిఆర్ మళ్ళీ సీఎం కావాలని రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నరన్నారు.బిఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి పెళ్లి బిఆర్ఎస్ తో కాపురం కాంగ్రెస్ తో అన్నట్లుగా అయన వైఖరి ఉందన్నారు. హైదరాబాదు వెళ్లినప్పుడు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేను అని చెప్పుకుంటాడు స్టేషన్ ఘనపూర్ వచ్చాక జై కాంగ్రెస్ అంటాడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ప్రచారం నిర్వహిస్తాడని విమర్శించారు. ఏపార్టీలో ఉన్నాడో ధైర్యంగా చెప్పుకోలేని దుస్థితిలో కడియం శ్రీహరి ఉన్నాడని ఎద్దేవ చేశారు.రాష్ట్రంలో మొన్న జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి బిఆర్ఎస్ పార్టీకి కేవలం 10 శాతం ఓట్ల తేడానే ఉందన్నారు. సంక్షేమ పథకాలలో కాంగ్రెస్ పార్టీ ఎంతగా విఫలమైందో దీన్ని బట్టి అంచనా వేయొచ్చని అన్నారు.ఇక గెలిచిన బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు మున్సిపాలిటీ చట్టసభలో మాట్లాడితే ఓడినవారు వారి వారి వార్డులకు ఇన్చార్జిలుగా ఉండి ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు నిలదీస్తూ ప్రజల తరపున గళం వినిపించాలి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు బూర్ల రాజేశ్వర్, చల్లా రమ్య రఘురెడ్డి, బాలగాని అనిల్, పొన్న రాజేష్,మండలాధ్యక్షుడు మాచర్ల గణేష్, మాజీ సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్, నాయకులు ఇనుగాల నర్సింహా రెడ్డి,శీలం శ్యామ్, మునిగెల రాజు, అన్నెపుఅనిల్, చింత శ్రీనివాస్, శ్రీనివాస్,ఆకారపు అశోక్ పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ -2026 లో షైన్ ప్రభంజనం

వరంగల్ ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ (సూర్య)జేఈఈ మెయిన్స్-2026 ఫలితాలలో 95.23,95.22 పర్సంటేజ్ సాధించి కార్పొరేట్ విద్యాసంస్థలకు సమానంగా ఫలితాలు సాధించినట్లు షైన్ విద్యాసంస్థల ఛైర్మన్ మూగుల కుమార్ యాదవ్,డైరెక్టర్లు మూగుల రమ,ఆరూరి కవిత,మూగుల రమేష్ లు సంయుక్తంగా తెలిపారు.సోమవారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్-2026 ఫలితాలలో షైన్ జూనియర్ కళాశాల జాతీయ స్థాయి ఫలితాలు సాధించడం చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు.షైన్ విద్యాసంస్థలు మొదటి నుండి జేఈఈ మేయిన్స్,అడ్వాన్స్ మరియు నీట్లలో అత్యుత్తమమైనటువంటి శిక్షణను వరంగల్ లో అందించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులను సైతం చక్కటి అకాడమిక్ ప్రోగ్రామింగ్,ప్రణాళికల ద్వారా అద్భుతమైన ఆణిముత్యాలుగా తయారుచేసి జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించారని తెలిపారు.ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో మంచి పర్సంటేజ్ సాధించిన ఎమ్.ప్రశాంతి- 95.23 (260310378274), ఎమ్. దీక్షిత 95.22 (260310461749), రూపశ్రీలక్ష్మి-94.51(260310231876), ఆర్.సౌరభ్ వర్మ - 94. 23 (260310210843), కె.అభిలాష్ - 92.38 (260310551812), వి.మాధురి-92.11 (260310590178), జి.సిద్దు - 92.09 (260310265638) విద్యార్థులను అభినందించడం జరిగింది.వీరితో పాటుగా 28 మంది విద్యార్థులు 85.0 పర్సంటేజ్ పైగా ఫలితాలు సాధించారని చైర్మన్ మూగుల కుమార్ యాదవ్ తెలిపారు.అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నిరంతర పర్యవేక్షణ మరియు మోటివేషన్తో మామూలు విద్యార్థులను కూడా మెరికలు తిరిగిన విద్యార్థులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని,ప్రతి విద్యార్థిపైన వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవడం వలనే ఈ విజయాలు సాధించారని వారు పేర్కొన్నారు.ఈ విజయాలకు తోడ్పడిన కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపక బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమములలో షైన్ విద్యాసంస్థల డైరెక్టర్ ఐఐటి కో-ఆర్డినేటర్ మూగుల రమేష్ యాదవ్,కళాశాలల ప్రిన్సిపల్స్, మారబోయిన రాజు గౌడ్,శ్రీనివాస్, ప్రశాంత్,అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.



**Rupa Sri Lakshmi**
(App. No. 260310231876)
**94.51**



**M. Deekshitha**
(App. No. 260310461749)
**95.22**



**R. Sourab Varma**
(App. No. 260310210843)
**94.23**



**M. Prashanthi**
(App. No. 260310378274)
**95.23**



## నాగేంద్రునికి భౌమ అమావాస్య పూజలు

**స్వామివారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నా రెడ్డి**



గీసుగొండ ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని ప్రసిద్ధమైన ఊకల్ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో భౌమ అమావాస్య సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డా.సముద్రాల సుదర్శనా చార్యులు స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి, చతుర్వేద పారాయణం తో పలు అభిషేకాలు,అర్చనలు చేశారు. అనంతరం పలురకాల పుష్పాలతో స్వామివారిని సుందరంగా అలంకరించారు.తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నా రెడ్డి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆయనకు స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీహర్ష,ఆలయ కమిటీ చైర్మన్ తిమ్మాపురం రాజేశ్వరరావు,కోశాధికారి కొత్తగట్టు రాజేందర్,గ్రామ సర్పంచ్ కక్కెర్ల సుభాష్,ఉప సర్పంచ్ జన్ను సుధాకర్, ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహాదేవపూర్ లో కెసిఆర్ జన్మదిన వేడుకలు



మహదేవపూర్ ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణా మొదటి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను మంగళవారం మహాదేవపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు.బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత, బిఆర్ఎస్ మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు ఓడేటి స్వప్న, మహదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, మండల యూత్ అధ్యక్షుడు అలీమ్ ఖాన్, నాయకులు పెండ్యాల మనోహర్, ఆన్కారి ప్రకాష్, తడుకల రమేష్, సల్మాన్,కలికోట దేవేందర్, కూర తోట శ్రీహరి, అరుణ,కూరతోట రాకేష్, చిర్ర మహేష్,మేసినేని రవీందర్, నరసింహస్వామి, వెన్నంపల్లి మహేష్, గట్టయ్య,లింగాల రామయ్య. శ్రీనివాస్,తోపాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నేత్రపర్వంగా శ్రీ భవాని సహిత గణపేశ్వరుడి గ్రామోత్సవం



**పురవీధుల గుండా కొనసాగిన ఊరేగింపు**

**పెద్ద ఎత్తున స్వామి వారిని దర్శించుకున్న భక్తులు**





గణపురం రూరల్, ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శివ కళ్యాణ మహోత్సవం అనంతరం మంగళవారం సాయంత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరుని గ్రామోత్సవం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మహిళల కోలాటాల మధ్య ఊరేగింపు నేత్రపర్వంగా కొనసాగింది. ఊరేగింపు మండల కేంద్రంలోని పురవీధుల్లో కొనసాగింది ఈ సందర్భంగా భక్తులు శ్రీ భవాని సహిత గణపేశ్వరుడిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ గణపురం ఎస్ఐ రేఖ అశోక్ లుఊరేగింపు లో పాల్గొన్నారు సందర్భంగా భక్తులకు ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు, కార్తిక్ ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.







# గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర కీలకం

**గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి**

**జిల్లా కలెక్టర్ డా.సత్య శారద**

**2వ విడత సర్పంచ్ ల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్**

గీసుగొండ ఫిబ్రవరి17 మేజర్ న్యూస్ (సూర్య)గ్రామాల సర్వతోముఖాభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.దేశంలోనే ఆదర్శ గ్రామంగా గుర్తింపు పొందిన గీసుకొండ మండలం గంగదేవిపల్లి గ్రామంలో,జిల్లాలోని 11 మండలాలకు చెందిన నూతన సర్పంచుల కోసం నాలుగు విడతలుగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు.మంగళవారం నిర్వహించిన రెండవ విడతలో భాగంగా రాయపర్తి, నర్సంపేట,ఖనాపూర్,దుగ్గొండి మండలాలకు చెందిన సర్పంచులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామాలకు మంచి జరగాలంటే సర్పంచులు పంచాయతీ రాజ్ చట్టం-2018పై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ఈ శిక్షణ తరగతుల ప్రధాన ఉద్దేశం అన్ని ప్రభుత్వ పథకాలపై సంపూర్ణ అవగాహన కల్పించి, గ్రామ పరిపాలనను ఎలా సమర్థవంతంగా నిర్వహించాలో నేర్పించడమేనని కలెక్టర్ తెలిపారు.శిక్షణలో గ్రామ పంచాయతీల పనుల నిర్వహణ,గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపకల్పన,అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న కుటుంబ సంక్షేమం,విద్య, ప్రజారోగ్యం,సామాజిక అభివృద్ధి వంటి కార్యక్రమాలపై పూర్తి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ శిక్షణను సర్పంచులు సద్వినియోగం చేసుకుని తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు. డిజిటల్ గవర్నెన్స్కు అనుగుణంగా పని చేస్తూ సాంకేతికతను వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సీఈఓ రామ్ రెడ్డి, డీపీఓ కల్పన , డీఈఓ రంగయ్య నాయుడు , డీఎం హెచ్ఓ సాంబశివ రావు, డి డబ్ల్యు ఓ రాజమణి సహా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.











## పాలన లో సర్పంచ్ ల పాత్ర కీలకం

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ సూర్య: గ్రామ పంచాయతీ పాలనలో సర్పంచుల పాత్ర కీలకమైందని, ప్రభుత్వం అందిస్తున్న శిక్షణను సర్పంచులు సద్వినియోగం చేసుకుని గ్రామాల అభివృద్ధికి బాటలు వేయాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు .నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాల్లో భాగం గా మంగళ వారం సర్పంచ్ లకి ట్రైనింగ్ సెషన్ ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిధి గా హాజరై జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 లోని అంశాలను, విధివిధానాలను సర్పంచ్ లు క్షుణ్ణం గా అవగాహన కలిగి ఉండాలన్నారు.గ్రామాల్లో అభివృద్ధి పనులతో పాటు సోషల్ ఇష్యూస్ అయిన బాల్య వివాహాలు, డ్రగ్స్, సైబర్ క్రైమ్ తదితర అంశాల మీద తీసుకోవలసిన చర్యల మీద కూడా ఎప్పటికప్పుడు అలర్ట్ గా ఉండాలన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సర్పంచులు తమ పాలనపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే నిధులను సక్రమంగా వినియోగించుకొని గ్రామాభివృద్ధికి పాటుపడాలని సూచించారు కార్యక్రమం లో డి ఆర్ డి ఓ వసంత, ట్రైని డీపీవో నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పరకాల మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ



పరకాల, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ సూర్య: పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆశీస్సులతో నూతనంగా ఎన్నుకోబడిన పరకాల మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ మంగళవారం మాజీ మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ ను హనుమకొండ లోని వారి స్వగృహంలో కలువగా చైర్మన్ సునీల్ కుమార్ ను సాధారణంగా ఆహ్వానించి వారిని శాలువతో సన్మానించి, ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన పరకాల మున్సిపల్ మాజీ చైర్మన్ దంపతులు సోదా అనిత రామకృష్ణ. కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ బండి శ్రీధర్ పాల్గొన్నారు.

# విలేజ్ డెవెలప్మెంట్ లో సర్పంచ్ ల పాత్ర కీలకం

### రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

### 4మండలాల సర్పంచ్ లకు శిక్షణ ప్రారంభం

ములుగు, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ సూర్య : గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర కీలకంగా ఉంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. గ్రామపంచాయతీల నిర్వహణకు రూ.500ల కోట్ల నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. మంగళవారం ములుగు సమీపంలోని ఆర్అండ్ బి గెస్ట్ హౌస్ లో నూతనంగా ఎన్నికైన ములుగు, వెంకటాపూర్, మల్లంపల్లి, గోవిందరావుపేట 4మండలాల సర్పంచ్ లకు 5రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అదేవిధంగా గెస్ట్ హౌస్ ఆవరణలో ఏర్పాటు చేసిన వర్మీ కంపోస్ట్ తయారీ, తడి, పొడి చెత్త నిర్వహణ స్టాల్ లను మంత్రి పరిశీలించారు. అనంతరం ములుగు, మల్లంపల్లి మండలకు చెందిన 75మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని, నూతనంగా ఎన్నికైన సర్పంచులకు పంచాయతీ రాజ్ చట్టం పై తప్పనిసరిగా అవగాహన ఉండాలని, పాలకులుగా ఉంటూ సేవకులుగా ప్రజలకు సేవ చేయాలని అన్నారు.





గ్రామాలలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూడాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే నిధులు అందరికీ ఉపయోగపడే పనులకు ఖర్చు చేయాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జీపీలకు ఎలాంటి మౌలిక వసతులు కల్పించాలి అనే అంశాల పై ప్రత్యేక బృందాలతో సర్వే నిర్వహించడం జరుగుతుందని, సర్పంచులకు మరిన్ని అదనపు బాధ్యతలు కల్పించి బాల్యవివాహాల నిర్మూలన, గ్రామాలలోని అత్యంత పేదరికంలో ఉన్న వారిని గుర్తించడం, మహిళ సంఘాలను ప్రోత్సహించడం, అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. శిక్షణ తరగతులకు విచ్చేసిన నూతన సర్పంచులకు పంచాయతీ రాజ్ చట్టం, విధులు, వారి బాధ్యతలపై ఐదు రోజులపాటు స్పష్టమైన అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు, గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రవీందర్రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆంగ్ల భాషలో పట్టు సాధించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలి

### విద్యార్థులకు పాఠ్యాంశాలను ఇన్నోవేటివ్ గా బోధించాలి

### నిరుపయోగంగా ఉన్న నిర్మాణాలపై అసంతృప్తి

### వాటి వివరాలు పై రెండు రోజుల్లో సమగ్ర నివేదిక సమర్పించాలని డిఈఓ ను ఆదేశించిన కలెక్టర్



కమలాపూర్ ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ సూర్య : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకునే విధంగా ఉపాధ్యాయులు సృజనాత్మకంగా బోధించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అన్నారు. మంగళవారం కమలాపూర్ మండలంలోని గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని విద్యార్థుల హాజరు వివరాలను అడిగి తెలుసుకుని, ముఖ గుర్తింపు విధానంలో హాజరు నమోదు ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. బోధన విధానంపై విద్యార్థులతో నేరుగా మాట్లాడి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. లెట్స్ ఎన్ రిచ్ ఇంగ్లీష్ పాఠ్యాంశ బోధనను పరిశీలించి విద్యార్థుల ఆంగ్ల ప్రావీణ్యం పై సంతృప్తి వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠ్యాంశాలు విద్యార్థులకు స్పష్టంగా అర్థమవుతున్నాయా అనే విషయాన్ని అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ప్రాథమిక పాఠశాలలోని తరగతులను పరిశీలించి ఐదవ తరగతి విద్యార్థులతో ఆంగ్లంలో మాట్లాడించి వారి పట్టణ నైపుణ్యాలను పరీక్షించడం జరిగిందని తెలిపారు. పాఠశాల ప్రాంగణ పరిశుభ్రత, తాగునీటి సదుపాయాలు, వంటగది, మరుగుదొడ్ల నిర్మాణస్థితిని పరిశీలించడం జరిగిందని,



అసంపూర్తిగా, నిరుపయోగంగా ఉన్న నిర్మాణాలపై రెండు రోజుల్లో సమగ్ర నివేదిక సమర్పించాలని డీఈఓ ను ఆదేశించడం జరిగిందన్నారు. తరగతి గదులు అందుబాటులో ఉన్నప్పటికీ విద్యార్థులను బయట కూర్చోబెట్టడం సరికాదని హెచ్చరించారు. పాఠశాల వాతావరణ పరిశుభ్రంగా, సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఆంగ్ల భాషలో పట్టు సాధించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదాల సరైన ఉచ్చరణ, అర్థ వివరణతో పాటు ఆంగ్ల పదాలను తెలుగులో సరిగా అనువదించి బోధించాలన్నారు. విద్యార్థులు చదివింది అర్థం చేసుకోవడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ప్రభుత్వ బడుల వైపు చూడాలంటే ఉపాధ్యాయులదే కీలకపాత్ర



అని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న బోధనను చూసి ప్రైవేట్ పాఠశాలలకు వెళుతున్న విద్యార్థులు ప్రభుత్వ బడులకు వచ్చేలా ఉపాధ్యాయులు శ్రమించాలన్నారు. కలెక్టర్ వెంట డీఈఓ ఎల్.వి. గిరి రాజ్, కమలాపూర్ తహసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో గుండె బాబు, ఎంఈఓ శ్రీధర్ ఉన్నారు.



# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



కాటారం, ఫిబ్రవరి 17, మేజర్ సూర్య న్యూస్: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర సాధకుడు కల్వకుంట చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకలను కాటారం మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. బి ఆర్ ఎస్ మండల శాఖ అధ్యక్షుడు జోడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు గారేపెల్లి వ్యాపార కూడలిలో కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామిళ్ళ కిరణ్, రత్న సౌజన్య, తోట జనార్ధన్, సర్పంచ్ వూర వెంకటేశ్వరరావు, బాసాని రవి, బండం రాజమణి, మానేం రాజబాపు, ఉప్పు సంతోష్, మున్వార్, అయిలి రాజబాబు,చీర్ల తిరుపతి రెడ్డి, వంగ రాజేంద్రచారి ,తైనేని సతీష్, ఊరగొండ లింగయ్య, మెడిగడ్డ దుర్గారావు, రత్న రమేష్ రెడ్డి మంథన చిరంజీవి, కాటారపు రాజమౌళి, తొంబర్ల రమణ అజిమిరా దేవనాయక్, తూటి మనోహర్,చకినాల ప్రశాంత్ కొండపర్తి రవి, గాజుల విక్రమ్ కుమార్,చీమల వంశీ, బోడ తిరుపతి,జిమ్మిడా వంశీ,బొడ్డు రాజబాపు, జాగిరి మహేష్ జాడి శ్రీశైలం, దుర్గం దుర్గయ్య, కొండ తిరుపతి, మునపురి ఐలయ్య,సంగటి రమణారెడ్డి, అంబటి సాగర్, శ్రీరాముల రజినీకాంత్,పోత సంతోష్,ఎండీ జమీర్, ఓలపు శ్రీనివాస్, దుర్గం రమేష్, పాగే రజాకర్, రామిల్ల అంజి, జాడిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుక



ములుగు జిల్లా వాజేడు మండలంలోని ధర్మవరం గ్రామంలో బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ 72వ జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమం యూత్ నాయకుల తిరుపతి ఆధ్వర్యంలో జరిగింది . బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెనుమల్ల కృష్ణారెడ్డి కేక్ కట్ చేసి కేసీఆర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మండల ప్రధాకార్యదర్శి సోమిడి నరసింహ రావు మండల పార్టీ ఉపఅధ్యక్షుడు కోత్తగట్టు సాంబమూర్తి. యూత్ మండల ప్రధాకార్యదర్శి బొల్లే అధినారాయ. చింతూరు సర్పంచ్ తెల్లం సుమాంజలి ధర్మవరం పేరూరు చింతూరు ఉప సర్పంచ్ లు బొల్లే సూర్యం తాడురి సంపత్ వడ్ల సురేశ్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అల్లి సూరిబాబు తెల్లం బుల్లేశ్వరారావు బచ్చు సత్యానారాయణ పాయం జానకిరామ్ మీనయ్య కీసారి రాజు బలుసుపాటి రాజు సద్దనపు చారి బొల్లే శేషు గరాచంద్రం మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కార్యదర్శిని సన్మానించిన సర్పంచ్

వాజేడు ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా వాజేడు మండలంలోని పూసూరు పంచాయతీలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి హసీనా బేగం ఇటీవలే కుంభ మేలగా పేరుగాంచిన మేడారం జాతర లో విశిష్ట సేవలు అందించినందుకు గాను ఆ పంచాయతీ సర్పంచ్ దెబ్బకట్ల సుమన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమం లో వార్డు మెంబర్లు మరియు గ్రామ పెద్దలు నల్లబోయిన లింగయ్య , బడే నాగేశ్వరరావు, నల్లబోయిన. సర్వేశ్వరావు, ఉప సర్పంచ్ జనగం లక్ష్మనరావు,వార్డ్ మెంబర్స్ నల్లబోయిన.అన్నపూర్ణ, తోలెం. రవీందర్, బడే.లక్ష్మి,గ్రామ ప్రజలు బడే.సన్మాకరావు, ఇండ్ల.సమ్మయ్య మొదలగువారు ఈకార్యక్రమంలో మొదలగు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## నర్సరీలో మొక్కల పెంపకం ప్రారంభించిన సర్పంచ్ హసీనాభాను



మహాదేవపూర్ ఫిబ్రవరి 17.మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండల కేంద్రంలోని నర్సరీలో మొక్కల పెంపకంను సర్పంచ్ హాసీనాభాను ప్రారంభించారు. వనమహోత్సవంలో 2026-27సంవత్సరంలో భాగంగా గ్రామ పంచాయితీ లో నర్సరీలో చెట్ల పెంపకం కొరకు విత్తనాలు ఎరువులు కలిపి బ్యాగులల్లో నింపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెట్లను కాపాడడం ప్రతిఒక్కరికి బాధ్యత అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ తుంగల శ్రీజా, వార్డు సభ్యులు గడ్డం స్వామి, పడాల రాజ మౌళి, మొహమ్మద్ బిన్ అలీ, కొండపల్లి రాములు. కార్యదర్శి, ఫీల్ ఆశిస్టెంట్ పాల్గోన్నారు.

# ఉచిత మొబైల్ ఏఐ చెస్ట్ ఎక్సరే స్క్రీనింగ్ క్యాంపు





### జిల్లా అధికారి డాక్టర్ గోపాల్ రావు

### క్షయ ప్రోగ్రాం ఆఫీసర్ చంద్ర కాంత్





వెంకటాపురం నూగూరు ఫిబ్రవరి 17 సూర్య మెజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోని ఏదిరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సెక్టార్ ఆలుబాక సబ్ సెంటర్స్ ఏదిరా. తిప్పాపురం. వీరభద్రా రం. సబ్ సెంటర్ ఆలుబాకలో జిల్లా అధికారి డాక్టర్ గోపాల్ రావు క్షయ ప్రోగ్రాం ఆఫీసర్ చంద్ర కాంత్ సూచనల ప్రకారం ఉచిత మొబైల్ ఏఐ చెస్ట్ ఎక్సరే స్క్రీనింగ్ క్యాంపును హెక్టర్ లో నిర్వహించడం జరిగిందిఈ శిబిరం నందు 66, మందికి ఎక్స్ రే తీయడం జరిగింది అందులో ముందు రోజున సమాచారం ఇచ్చి వారిని శిబిరం వద్ద తెమడ సేకరించడం జరిగిందిఈ సందర్భంగా శిబిరం వద్దకు వచ్చిన వారికి క్షయ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ క్యాంపులో డయాబెటిక్. ఐ పవర్ టెన్షన్. జ్వరం. దగ్గు ఇతర వ్యాధికలిగిన ప్రతి ఒక్కరూ పరీక్ష చేసుకోవాలని. ఆధునిక ఆర్టిఫిషియన్ ఇంటిలిజెంట్ టెక్నాలజీ తో ఐదు నిమిషాలలో ఎక్రే పరీక్ష పూర్తవుతుందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టీవీ ఎలెక్ట్ ఇండియా డిస్టిక్ కోఆర్డినేటర్ టి రాజు ఎక్రే టెక్నీషియన్ సంతోష్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది టి బి సూపర్వైజర్ వెంకటేశ్వరరావు. కోటిరెడ్డి .రామలక్ష్మి రాజేష్. మోహన్ కృష్ణ. భూపతి రావు. ధనలక్ష్మి. వెంకటరమణ. శాంత. కృష్ణవేణి. లక్ష్మి ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# వెంకటాపురం మండలంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

### బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబు

వెంకటాపురం నూగూరు ఫిబ్రవరి 17 సూర్య మేజర్ న్యూస్ : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినోత్సవం పురస్కరించుకొని వెంకటాపురం మండల కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన మండల సీనియర్ నాయకుడు గుడవర్తి నరసింహమూర్తి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేసిన కృషి మరువలేనిదన్నారు.భవిష్యత్ తరాలకు







మార్గదర్శకుడిగా ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించాడని కొనియాడారు. బిఆర్ఎస్ పాలనలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ప్రజల హృదయాల్లో బిఆర్ఎస్ స్థిరస్థాయిగా నిలిచిపోయిందని కొనియాడారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వేల్పూరి లక్ష్మి నారాయణ,అధికార ప్రతినిధి డర్ర దామోదర్, ఉద్యమ నాయకులు చిడెంరవి, ముడుంబా శ్రీనివాసరావు సర్పంచ్లు రమ్య , ఆదిలక్ష్మి, జాగర శాంత మూర్తి నాగేశ్వరరావు, నాగేంద్ర, నాని,జానకమ్మ, మాధురి, ఉదయ్ కిరణ్, కార్యకర్తలు అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.





## భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్- ఛైర్మన్,లను సన్మానించి గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాపు



మహాదేవపూర్ ఫిబ్రవరి 17.మేజర్ న్యూస్ సూర్య: నూతనంగా ఎన్నికైన భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్యగౌడ్, వైస్ -ఛైర్మన్ గా ఎన్నికైన అంబాల శ్రీనివాస్ లను భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాపు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతోసన్మానించారు. ఈసందర్భంగా కోట రాజబాపు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు అండదండలతో ఐటి మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో భూపాలపల్లి పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందు వరుసలో ఉంచడానికి కృషి చేయాలని ఆయన కోరారు.తోటి కౌన్సిలర్లను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కలుపుకుని ముందుకు వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సల్లూరి సమ్మయ్య కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలిమేల మండలకేంద్రంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

### హాజరైన నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిన బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు

పలిమేల ఫిబ్రవరి, 17 మేజర్ న్యూస్ సూర్య:జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేలా మండలకేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 73వ జన్మదిన వేడుకలు మండల బి ఆర్ ఎస్ నాయకులు జరుపుకున్నారు. సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పండ్లు పంపిని చేశారు మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండల నాయకుడు ఆలం సత్యనారాయణ మరియు యూత్ అధ్యక్షుడు లంగారి రవీందర్ మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలోనే తెలంగాణా అభివృద్ధి చెందిందని అన్నారు. పలిమేల మండల అభివృద్ధి పుట్ట మధు నాయకత్వంలో కెసిఆర్ ప్రభుత్వంలో జరిగిందని అన్నారు. కొత్తగా పలిమేలా మండలం, మోదేడు నూతన గ్రామ పంచాయతీ, రోడ్డు సౌకర్యాలు, వంతెనలు పూర్తి చేశారని





నాయకులు గుర్తు చేశారు. రైతులకు రైతు బందును ఇచ్చిన నాయకుడు కెసిఆర్ అని అన్నారు. నేడు రైతు బంధు కోసం రైతులు వేచి చూసిన ఇప్పటికి ఇవ్వకపోవడం ప్రభుత్వం నిర్లక్ష్యం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు దాటినా మహిళలకు ఇస్తామ్మన్న 2500/-రూపాయలు, వికలాంగులకు, వితంతువులకు తదితర పెన్షన్లు పొందే వారికి సహాయం పెంచలేదన్నారు. ఇలా అనేక హామీలు ఇచ్చి అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి ప్రజలు వచ్చే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ మంథని నియోజకవర్గంలోని అన్ని మండలాలతో పోలిస్తే పలిమేల మండలంలోని అధ్యధిక ఓటర్లు కాంగ్రెస్ పార్టీ కంటే బిఆర్ఎస్ పార్టీనే ఆదరించారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఆలం సత్యనారాయణ తో పాటు మండల యూత్ అధ్యక్షులు లంగారి రవీందర్, కుమ్మరి సారయ్య, గోమాస ఆదినారాయణ, సప్పిడి మాంతయ్య,ఎసయ్య, కలుగూరి సమ్మయ్య,మోతె కిష్టయ్య, పడాల రమేష్,కమ్మల రంజిత్, మడే సత్యనారాయణ, కాల్వపల్లి వెంకటి,జనగామ రామ్మూర్తి, కుమ్మరి పోచమల్లు,యూత్ నాయకులు మోతె ప్రశాంత్, పాగె సంతోష్, బొచ్చు తిరుపతి,దుంప నరేష్, టింగ రాకేష్, గడ్డేమ్ ఉదయ్ కిరణ్, వాసం నవీన్, బాను చందర్, బాపు, రవి,కాల్వపల్లి శ్రీను, రూపేష్, తదితర నాయకులు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట మున్సిపలిటిలో నైతిక విజయం బీఆర్ఎస్ పార్టీదే



## వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్

వర్ధన్నపేట ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ సూర్య : వర్ధన్నపేట మునిసిపలిటి ఎన్నికల్లో నైతిక విజయం బిఆర్ఎస్ పార్టీదేనని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. మంగళవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎంఆర్ఆర్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన విలేకారుల సమావేంలో ఆయన మాట్లాడుతూ వర్ధన్నపేట మునిసిపలిటి పరిధిలోని 12 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ 4స్థానాలే విజయం సాధించారని, 5వ వార్డు బీఆర్ఎస్ రెబల్ అభ్యర్థిని కి డ్నాప్ చేసి తన ఆధీనంలో ఉంచుకుంటే గిరిజన వాసులు ఈ విషయంపై నిలదియాలని క్యాంప్ కార్యాలయానికి వస్తే వారిపై లాఠీచార్జి చేసి భయభ్రాంతులకు గురిచేశారన్నారు. 12వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి గెలిచారని తొలుత ప్రకటించడంతో పలు చానల్లో సైతం స్క్రోలింగ్ వచ్చాయన్నారు. కాంగ్రెస్ అధీనంలో 5 సీట్లు మాత్రమే ఉండడంతో అధికారంలోకి రామాని గ్రహించి అధికారులపై వత్తిడి తెచ్చి 12వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఆభ్యర్థి గెలిచారని ప్రకటించారన్నారు. 11వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోతే 4సార్లు రీకౌటింగ్ చేశారని, అదే 12వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి రికౌంటింగ్ చేయమని ప్రాధేయపడిన ఎందుకు అనుమతించలేదని ప్రశ్నిం చారు. వర్ధన్నపేట మునిసిపలిటి ఎన్నికల్లో అధికార పార్టీకన్న బీఆర్ఎస్ పార్టీకి 350 ఓట్లకుపైగా మోజార్టీ వచ్చిందని దీంతో బీఆర్ఎస్ఐ నైతిక విజయం అన్నారు. తనకు నియోజకవర్గంలో 5 గేస్ట్ హౌస్ లు ఉన్నాయని వెటకారం చేశారని, తాను వ్యాపారం చేసి ఆర్థికంగా ఎదిగానని ప్రతి పనికి నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు హన్మకొండకు రాకుండా తాను ఎమ్మెల్యేగా ప్రజల వద్దకే వచ్చేందుకు స్థానికంగా గౌస్టస్లు కట్టించుకోని సిఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్, రైతుబీమా లాంటి పథకాలను ప్రజలకు అందజేసి వారికి కడుపునిండ భోజనం పెట్టి పంపే సంస్క ృతి తనదాన్నారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తన ఎన్నికల అప్పుడు ఇంటి కాగితాలు తనఖా పెట్టి అప్పు కోసం తిరిగాడని, ప్రస్తూతం రూ.6 కోట్లతో విలాసవంతమైన భవనం కోనుగోలు చేశాడని ఇటివల ఓ సోషల్ మీడియా చానల్లో చూశానని అన్నారు. ఈ విల్లా కోనుగోలు చేసింది సెటి టి మెంట్లకేనని ప్రజలు ఆరోపిస్తున్నారన్నారు. పోలీస్ అధికారిగా ఆయన గౌస్ట్ హౌస్ల సంగతి ఆయనకు బాగా తెలుసన్నారు. తనను రియల్ ఎస్టేట్ వ్యాపారి అని ప్రచారం చేశాడని నీ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకనిదేనన్నారు. ఆ రియల్ ఎస్టేట్ వెంచర్లోనే కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు మునిసిపలిటి ఎన్నికల్లో అందులోనే ఉండి డబ్బులు వెదజల్లి గిరిజనులకు మాయమాటలు చెప్పి వారిని మోసం చేశారన్నారు. శా సన సభ ఎన్నికల్లో హసన్పర్తి గోపాల్పూర్, వర్ధన్నపేట పర్వతగిరి, తదితర చెరువుల్లో అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని కబ్జాలు చేశానని తప్పుడు ఆరోపణలు చేసి ప్రజలను పక్కదారి పట్టించి విజయం సాధించా డన్నారు. ఆయన మాటాలను పట్టి చూస్తే చిన్న మెదడు చితికినట్లు ఉందని అనిపిస్తుందన్నారు. ఎమ్మెల్యేగా గెలిచివు రాష్ట్రంలో అధికారంలో ఉండి ఆనాడు ఆరోపించిన వాటిపై ఎందుకు విచారణ చేపట్టలేదని నిలది గారు. పక్కా ఇండ్ల నిర్మాణం, కోనారెడ్డి చెరువు అభివృద్ధి పనులు, కులా, మహిళ, యువజన సంఘాల కమ్యూనిటి హాల్ భవనాల నిర్మాణం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో నిధులు మంజూరి చేయిస్తే వాటిని రద్దు చేసిన ఘనత ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకే దక్కుతుందన్నారు.

వర్ధన్నపేట మునిసిపలిటిలో జూనియర్, డిగ్రీ కళాశాలలకు భవనాలు నిర్మించేందుకు నిధులు, వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల నుంచి 100 పడుకలుగా అప్గ్రేడ్ చేసి నిధులు మంజూరి చేయించి శీలాపలాకాలు వేస్తే ఇప్పుడున్న ఎమ్మెల్యే నాగరాజు తానే మంజూరి చేశానని కొబ్బరికాయలు కొట్టి ప్రారంభిస్తున్నడని విమర్శించారు. గుడి, బడి, మతం, కులం అంటే వేంగ్యంగా మాట్లాడడం ఎమ్మెల్యే నాగరాజుకే చెల్లిందని ఆరోపించారు. అభివృదికి సహకారిస్తాం కానీ తప్పుడు మాటలు మాట్లాడితే సహించమని మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ హెచ్చరించాడు. ఈ స మావేశంలో బీఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు మార్గం బిక్షపతి, తూళ్ల కుమారస్వామి, గోధుమల మధు, గుజ్జ గోపాల్ రావు, గుజ్జ సంపత్ రెడ్డి, దుగ్యాల మాధవరావు, సిలువేరు కుమారస్వామి, గుజ్జ వీరన్న, తిరుపతి సురేష్, బానోతు జ్యోతి, తుమ్మల అరుణ శ్రీధర్, చిలువేరు రమ, నాయకులు పూజరి రఘు. కొమాండ్ల ఎలేందర్రెడ్డి తోటకూరి రాజమణి, తోటకూరి శ్రీధర్, వెంకట్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు


### కేజీబీవీ విద్యార్థులకు పండ్ల పంపిణీ



చిట్యాల, ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్: మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఏస్ పార్టీ అధినేత కెసిఆర్ జన్మదిన వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్, మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, యూత్ అధ్యక్షులు తౌటం నవీన్ లు కేక్ కోసి పండ్ల ను పంపిణీ చేశారు. అనంతరం కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని 10 సంవత్సరాలు అధికారంలో ఉండి పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కెసిఆర్ కు దక్కిందన్నారు. తెలుగు జాతిపితగా తెలుగు వారి హృదయాల్లో చిరస్థాయిగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, పిట్ట సురేష్, మడికొండ రవీందర్ రావు, ఏరుకొండ రాజేందర్, సర్పంచ్ కొడారి ఓదెలు, గాజే అశోక్, బుర్ర శ్రీధర్, పాండ్రాల వీరస్వామి, మురహరి తిరుపతి, జెట్టి కుమార్, కొడారి రవి, మేడిపల్లి శ్రీనివాస్, కిరణ్, రాజేందర్, సాద మల్లయ్య, నోముల నాగరాజ్, రాజిరెడ్డి, వీరారెడ్డి, క్యాతం రమేష్, పర్లపెల్లి భద్రయ్య, చందు, దుర్గాప్రసాద్, నేపాలి రాజేష్, పుట్టపాక నరసింహ, గుర్రం సుశ్రుతు, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించాలి

### రాంపూర్ సర్పంచ్ - రడం భరత్



గీసుగొండ ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించాలని కిటెక్స్ గార్మెంట్స్ ఎండి మనోజ్ కుమార్ను రాంపురం సర్పంచ్,జిల్లా నాయకులు రడం భరత్ కోరారు .మంగళవారం కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ కిటెక్స్ గార్మెంట్స్ ఎండి మనోజ్ కుమార్ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రడం భరత్ కంపెనీ ఎండి మనోజ్ కుమార్ తో చర్చించారు.ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ మండలంలోని యువతకు వారి అర్హతలను బట్టి ఉపాధి,ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కిటిక్స్ కంపెనీ ఎండి మనోజ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.పరిశ్రమల అభివృద్ధి ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆయన పేర్కొన్నారు.

# రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న టైపిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్ల సేవలను కొనసాగించాలి

## ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ కి వినతి పత్రం

ములుగు, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ సూర్య :రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న టైపిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్ల సేవలను కొనసాగించాలి అని ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వారం సీసీఎల్ఏ కార్యాలయం నుండి జారీ చేయబడిన మెమో ప్రకారం రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న టైపిస్ట్ , కంప్యూటర్ ఆపరేటర్ల సేవలను నిలిపివేయాలని ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో, రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న సుమారు 632 మంది టైపిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్లు, ములుగు జిల్లాలో పని చేస్తున్న 11 మంది వారి కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నాయి.ఈ సందర్భంగా, గత ప్రభుత్వాలచే నియమించబడిన టైపిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్లు ఎంతో కాలంగా రెవెన్యూ శాఖలో నిరంతరాయంగా సేవలు అందిస్తూ శాఖ పరిపాలనలో కీలక పాత్ర పోషించారు .మాలో చాలా మంది వయోపరిమితి దాటిపోయినందున ఇతర ప్రభుత్వ ఉద్యోగాలకు కూడా అర్హత కోల్పోయిన పరిస్థితి ఏర్పడిందని వివరించారు.ముఖ్యంగా, ఈ 632 మంది సిబ్బంది , వారి కుటుంబాల



సామాజిక భద్రత, ఆర్థిక స్థిరత్వం జీవనోపాధి పూర్తిగా ఈ ఉద్యోగంపై ఆధారపడి ఉన్న నేపథ్యంలో వారి సేవలను నిలిపివేయడం వలన తీవ్రమైన ఆర్థిక సామాజిక సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని.

# వెంకటాపూర్ లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

### మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి ఆధ్వర్యంలో పాలు-పండ్లు పంపిణీ చేసిన బీఆర్ఎస్ శ్రేణులు



వెంకటాపూర్(రామప్ప) ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ సూర్య: నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను సాకారం చేసి తెలంగాణ తెచ్చిన మహానేత కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన బీఆర్ఎస్ శ్రేణులు. వెంకటాపూర్ మండలం తాళ్ళపాడు సెంటర్లో మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి ఆధ్వ ర్యంలో తెలంగాణ రాష్ట్ర సాధనకు అహర్నిశలు శ్రమించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన మహానేత, భారత రాష్ట్ర సమితి స్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను మంగళ వారం మండల కేంద్రంలోఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మాట్లాడిన నాయకులు తెలంగాణ ఉద్యమం లో కెసిఆర్ చూపిన దీక్ష, పట్టుదల, త్యాగాలు రాష్ట్ర చరిత్రలో స్వర్ణాక్షరాలతో నిలిచిపోతాయని అన్నారు. ఒకే లక్ష్యంతో కోట్లాది ప్రజలను ఏకం చేసి, పార్లమెంట్లో తెలంగాణ సాధనకు కట్టుబడి నిలిచిన నేతగా ఆయనను



కొనియాడారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా అభివృద్ధి, సంక్షేమం అనే ద్వంద్వ లక్ష్యాలతో అనేక పథకాలను అమలు చేసి దేశానికి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. రైతు బంధు, రైతు బీమా, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు, కాళేశ్వరం ప్రాజెక్ట్ వంటి పథకాల ద్వారా గ్రామీణాభివృద్ధి, రైతు సంక్షేమం, మహిళా సాధికారతకు బాటలు వేశారని తెలిపారు. వెంకటాపురం తాళ్ళపాడు సెంటర్లో జరిగిన ఈ కార్య క్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, యువజనులు, అభిమానులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మిఠాయిలు పంచి, తెలంగాణ నినాదాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.తెలంగాణ కోసం పోరాడి రాష్ట్రాన్ని సాధించిన మహానేత కెసిఆర్ ఆయు రారోగ్యాలతో మరిన్ని సంవత్సరాలు ప్రజాసేవ చేయాలని ఈసందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గై అశోక్,పాలంపేట సర్పంచ్ చల్లగొండ రాజు, కాసర్ల కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షులు నర్ర భద్రయ్య, చిక్కుల కళ్యాణ్ గోపి, నాయకులు నూనె రమేష్,రాజేందర్,తోట సంపత్,అలీ మియా, ప్రసాద్ రెడ్డి, బోయిన్ సదయ్య,రవి,మాజీ సర్పంచులు, ఉపసర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోడల్ పాఠశాలలో ఆరో తరగతిలో ప్రవేశాలు



చిట్యాల, ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతిలో అడ్మిషన్ పొందేందుకు దరఖాస్తులు ఆన్ లైన్ లో స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మేకల రమేష్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ ఐదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆరో తరగతిలో ప్రవేశాలు పొందేందుకు దరఖాస్తు చేసుకోవా లని అన్నారు. ఏడో తరగతి నుండి పదవ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులు ఫిబ్రవరి 28 తో గడువు ముగియనున్నందున మండలంలోని విద్యార్థులు, జిల్లాలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాల కోసం పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ ఫోన్ నెంబర్ 9885666783 ని సంప్రదించాలన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ సర్పంచ్ బండారి హరినాథం సస్పెన్షన్

### ప్రకటించిన జిల్లా అధ్యక్షుడు అశోక్



ములుగు, ఫిబ్రవరి 17, మేజ న్యూస్ సూర్య : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ములుగు మాజీ సర్పంచ్ బండారి హరినాథం ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ మంగళవారం ప్రకటించారు. పార్టీ నియమాలకు కట్టుబడి పనిచేయాలని,అతిక్రమిస్తే ఎవరినీ ఉపేక్షించేదిలేదన్నారు. ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు ద్రోహం చేసేవిధంగా వ్యవహరించినందుకు గాను ఈనిర్ణయం తీసుకున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబంలాంటిందని, పార్టీని దెబ్బతీయాలని చూస్తే ఊరుకునేదిలేదన్నారు. పార్టీ నియమాల లైన్ అతిక్రమించిన వారు ఎవరైనా ఇదే పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తుందని అశోక్ హెచ్చరించారు.

# ఉద్రిక్త వాతావరణంలో జనగామ మున్సిపాలిటీ చైర్పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక

### ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఓటు వినియోగించుకున్న కాంగ్రెస్ ఎంపీ , బిఆర్ఎస్ ఎమ్మెల్యే

### ఎన్నికైన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించిన జనగామ ప్రిసైడింగ్ అధికారి రెవెన్యూ డివిజనల్ అధికారి గోపీరాం

### చైర్ పర్సన్ కడకంచి బాలమణి

### వైస్ చైర్మన్ గా పర్వతాలు భూష

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్): జనగామ మున్సిపాలిటీ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికను రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించినట్లు ప్రిసైడింగ్ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి గోపీరామ్ తెలిపారు. సోమవారం 30 వార్డు లకు సంబంధించి ఎన్నికైన కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం కాగా చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక మంగళవారం కి వాయిదా పడింది. మున్సిపాలిటీ కార్యాలయం హాల్ నందు మంగళవారం చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపిక ప్రక్రియను పి ఓ,ఆర్డీవో నిర్వహించారు .కాంగ్రెస్ పార్టీ తరపున నుంచి కౌన్సిలర్ గా ఎన్నికైన కడకంచి బాలమణి చైర్ పర్సన్ గా మారబోయిన పాండు సభ్యుడు ప్రతిపాదించగా పాముకుంట్ల ప్రసాద్ కుమార్ అభ్యర్థి బలపరిచారు.అలాగే బిఆర్ఎస్ పార్టీ తరఫున చైర్మన్ గా గోపగాని సుగుణకర్ ను ఉడుగుల కిష్టయ్య ప్రతిపాదించగా, గున్న గంటి వెన్నెల బలపరిచారు.చైర్మన్,వైస్ చైర్మన్ ఎంపికకు చేతులెత్తే విధానంలో ఓటు వేయాల్సిందిగా ఆర్డీవో కోరగా కాంగ్రెస్ పార్టీ నుండి 12 మంది సభ్యులు ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు ఒక సిపిఐ పార్టీ ఒక అభ్యర్థి, ఎక్స్ అఫీషియో కింద భువనగిరి పార్లమెంట్ సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డి చేతులెత్తగా 16 మంది సభ్యులు అయ్యారు. బిఆర్ఎస్ నుంచి గెలుపొందిన 13 మంది సభ్యులు, స్వతంత్ర అభ్యర్థులు ఇద్దరు, స్థానిక శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎక్స్ అఫీషియల్ కింద చేతులెత్తగా 16 మంది సభ్యులు అయ్యారు. రెండు పార్టీలకు సరి సమానంగా వచ్చాయి. ఇట్టి విషయంలో ఇండిపెండెంట్ కౌన్సిలర్ మంజుల బిఆర్ఎస్ పార్టీకి మద్దతు పలికి చేయి ఎత్తితే కాంగ్రెస్ సభ్యులు ఆమెను వద్దు అని వాదించారు. కొంతమేరకు ఘర్షణ వాతావరణం నెలకొంది పోలీసులు జోక్యం చేసుకొని విషయాన్ని సద్దుమణిగించారు.ఎన్నికల నియమ నిబంధనలు మేరకు ఇరుపార్టీల సమక్షంలో డ్రా పద్ధతి ద్వారా కాంగ్రెస్ పార్టీ కడకంచి బాలమణి చైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు, అలాగే వైస్ చైర్మన్ గా పర్వతాలు భూష ఎన్నికయ్యారు. వీరిని జనగామ మున్సిపాలిటీ చైర్పర్సన్ గా, వైస్ చైర్మన్ గా ప్రకటించి, వారిచే పి ఓ మరియు ఆర్డిఓ గోపీరాం ప్రమాణ స్వీకారం చేయించి, ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేరకు చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎంపిక పారదర్శకంగా,సజావుగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. మున్సిపాలిటీ కార్యాలయ పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి డిసిపి రాజమహేంద్ర నాయక్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లు,మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

# రోజు ధ్యానం చేస్తూ ఏకాగ్రతను పెంచుకోవాలి



స్టేషన్ ఘనపూర్ ఫిబ్రవరి 17,మేజర్ న్యూస్ (సూర్య):దిక్సూచి కార్యక్రమంలో భాగంగాపిరమిడ్ ధ్యాన గురువు మాజీ జనగామ మండల విద్యాశాఖ అధికారి వంగాల రాజేందర్ మంగళవారం మండలంలోని రాఘవాపూర్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థులకు ధ్యానం మీద శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన విద్యార్థులకు ఏకాగ్రత పెరగడం కోసం మానసిక ఆరోగ్యం తద్వారా శారీరక ఆరోగ్యం, ఆనందం,దైవత్వం కోసం అలాగే తోటి వారిపట్ల ప్రేమ దయ కరుణ వంటి లక్షణాలను పెంపొందించుకోవడం కోసం ధ్యానం ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులందరూ తప్పకుండా వారి వారి వయస్సులను బట్టి అన్ని నిమిషాలు రోజు ధ్యానం చేస్తూ ఏకాగ్రతను పెంచుకోవాలని విద్యార్థులకు చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయడు సిఆర్ అనిల్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు రాజేందర్ ను ఘనంగా సత్కరించారు.

# ఆరోగ్య లక్ష్మి కమిటీలతోనే అంగన్ వాడిల బలోపేతం



చిట్యాల, ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్: ఆరోగ్య లక్ష్మి కమిటీల ద్వారానే అంగన్ వాడి కేంద్రాలు బలోపేతమవుతాయని ఐసిడిఎస్ సూపర్ వైజర్ జయప్రద అన్నారు. మంగళవారం మండలంలోని నైన్ పాక గ్రామంలోని మూడు అంగన్ వాడి కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య లక్ష్మి కమిటీలను ఎంపిక చేసి బలోపేతం చేయాలని అంగన్ వాడీ కేంద్రాలలో జరుగు ప్రతి కార్యక్రమానికి ప్రజాప్రతినిధులను పిలవాలని సూచించారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలందరిని ప్రైవేట్ స్కూలుకు పంపకుం డ అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని, కోరారు. ప్రీ స్కూల్ కార్యక్రమాలు, బాలింత తీసుకోవాల్సిన ఆహార ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు సుభద్ర, కరుణ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# అడుగడుగునా అధికార దుర్వినియోగం

## – బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎంపీ మాలోతు కవిత





దంతాలపల్లి,ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ (సూర్య):కాంగ్రెస్ పార్టీ పోలీసులను అడ్డుపెట్టుకొని అడుగడుగునా అధికార దుర్వినియోగానికి పాల్పడిందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎంపీ మాలోతు కవిత అన్నారు.మంగళవారం తొర్రూర్ మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ ఎంపికకు మద్దతు తెలుపడానికి వెళుతున్న క్రమంలో అనుమతి లేదని మార్గం మధ్యలో పోలీసులు ఆపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీసులను అడ్డుపెట్టుకుని కాంగ్రెస్ పార్టీ నీచమైన రాజకీయ క్రీడ ఆడుతోందని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తోందని, ఎన్నికల సమయంలో ప్రతిపక్షాలను అణగ దొక్కే ప్రయత్నం జరుగుతోందని తీవ్ర ఆరోపణలు చేశారు.వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు ధర్మరాపు వేణు,మాజీ ఎంపీపీ ఓలాద్రి ఉమా – మల్లారెడ్డి,వెంకట్ రెడ్డి,తండా రాములు,మల్లం లింగన్న, మల్లం ప్రవీణ్,మద్దుల సుధాకర్ రెడ్డి,ఎరుకొండ సాయి,మద్దిరాల వీరస్వామి,గుండె రామనర్సు తదితరులు ఉన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

## – రైతుల సమక్షంలో రైతు బాంధవుడి జన్మదిన వేడుకలు





దంతాలపల్లి,ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో మంగళవారం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎంపీ మాలోతు కవిత హాజరై పచ్చని పంట పొలాల మధ్య రైతుల సమక్షంలో కేక్ కట్ చేసి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి శు భాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ధర్మరాపు వేణు,మాజీ ఎంపీపీ ఓలాద్రి ఉమా – మల్లారెడ్డి,వెంకట్ రెడ్డి,తండా రాములు,మల్లం లింగన్న,మల్లం ప్రవీణ్,మద్దుల సుధాకర్ రెడ్డి,ఎరుకొండ సాయి,మద్దిరాల వీరస్వామి,గుండె రామనర్సు, రామ్మూర్తి, కృష్ణ,బిక్షం,సుధాకర్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

## - రెండేళ్ల చిన్నారితో కేక్ కట్ చేయించిన బిఆర్ఎస్ పార్టీ ఆత్మకూరు మండల శ్రేణులు



ఆత్మకూరు ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ (సూర్య): మంగళవారం తెలంగాణ జాతిపిత, బి ఆర్ ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకలు ఆత్మకూరు మండల కేంద్రంలో మండల కమిటీ ఆధ్వర్యంలో చిన్నారి తో కేక్ కట్ చేయించి ఘనంగా నిర్వహించిన భీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శిలు లేతాకుల సంజీవరెడ్డి, బొల్లోజు కుమారస్వామి మండల సమన్వయ కమిటీ సభ్యులు కాంతాల కేశవరెడ్డి, బొల్లబోయిన రవియాదవ్,సావురే రాజేశ్వరరావు కామారం, పెంచికలపేట సర్పంచులు తోట కుమారస్వామి, మందపెల్లి ప్రసాద్ ఆత్మకూరు,చౌల్లపెల్లి ఉపసర్పంచ్ లు బాషబోయిన పైడి, పూజరి కుమారస్వామి మాజీ వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ మందపెల్లి సంజీవయ్య మాజీ కోఆప్షన్ సభ్యులు లి ఎండి అంకూస్‌లి మాజీ సర్పంచ్ లు వంగాల భాగవాన్ రెడ్డి,రంపీస మనోహర్ మండల బిసి.సెల్ అధ్యక్షులు మాజీ రైతు కోఆర్డినేటర్ బాషబోయిన సాగర్ ఆంద్రువిశ్వేశ్వర్ రెడ్డి ఆత్మకూరు, పెంచికలపేట, కటాక్షాపూర్, తిరుమలగిరి గ్రామపార్టీ అధ్యక్షులు పాపని రవీందర్, జిల్లపెల్లి సుధాకర్, శ్రీరాంశెట్టి సుమన్,బూర సాంబయ్య గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు మంతుర్తీ రమేష్ మల్కపేట,తిరుమలగిరి,నీరుకుళ్ల గ్రామ పార్టీ కార్యదర్శిలు మాదం శ్రావణ్,ఇర్సడ్ల కుమారస్వామి,వంగేటి వేణు , నీటి సంఘాల చైర్మన్ భాష బోయిన సదానందం వార్డు మెంబర్లు పార్శ రవీందర్,యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎంపీపీఎస్ ధర్మారం తండాలో పీఎం పోషణ్ సోషల్ ఆడిట్..





కేసముద్రం,ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం లోని ధర్మారం తండా ప్రాథమిక పాఠశాలలో పీఎం పోషణ్ సోషల్ ఆడిట్ టీం సెస్ సీనియర్ పరిశోధకులు బి.సంపత్ పర్యవేక్షణలో మంగళవారం పాఠశాలను సందర్శించారు. సందర్శనలో భాగంగా పాఠశాలలోని మధ్యాహ్న భోజన రికార్డులను తనిఖీ చేయడంతో పాటు విద్యార్థులకు మధ్యాహ్న భోజన పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పరిశీలకులు సీహెచ్ శ్రీనివాస్, కె.యేసుబాబు,శృతి మహేష్ మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్యక్రమం అమలు తీరు, రికార్డుల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఎన్. వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్,సీసీహెచ్ అనూష పాల్గొన్నారు.

# కేసముద్రం టౌన్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



కేసముద్రం,ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ (సూర్య): బీఆర్ఎస్ పార్టీ కేసముద్రం టౌన్ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72వ, జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు టౌన్ పార్టీ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ ఓలం చంద్రమోహన్,మండల అధ్యక్షులు మహమ్మద్ నజీర్ అహ్మద్,మండల ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, టౌన్ ప్రధాన కార్యదర్శి నర్సింగం వెంకటేశ్వర్లు,4వ వార్డ్ కౌన్సిలర్ దూడేపాక కృష్ణ, మాజీ జడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్, మోడెం రవీందర్ గౌడ్,కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి ,బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు రేణిగుంట్ల సుధాకర్ ,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, నల్ల కిరణ్ కుమార్,మాజీ సర్పంచ్ సేవేందర్,బానోత్ దేవేందర్, బానోత్ తారా సింగ్ , గొట్టం సుభాష్, ఆంగోత్ రమేష్, జెనిగల కొమురెల్లి, కోర్ర భరత్, బోడ రాజు కుమార్, బానోత్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూమి కబ్జా చేసిన వారి పై చర్యలు తీసుకోవాలి

## - ఆక్రమణ భూమిపై తహసీల్దార్ కు ఫిర్యాదు చేసిన బాధితులు

బచ్చన్నపేట: ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ (సూర్య) : బచ్చన్నపేట మండలంలోని చిన్న రామన్ చర్ల రెవిన్యూ సర్వే 174 లో అసైన్డ్ పట్టా ఆక్రమణ కబ్జాపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కు బాధితులు ఫిర్యాదు చేశారు. బచ్చన్నపేట గ్రామానికి చెందిన కారే ప్రకాష్, కర్రే రామయ్య తమకు సంబంధించిన చిన్న రామన్ చర్ల రెవిన్యూ గోపాల్ నగర్ సర్వే నంబర్ 174 లో ఏ.1-01 గుంట్టలు భూమి కారె ప్రకాష్ కు ఉండబడినది. కర్రే రామయ్య కు 174 సర్వే నంబర్ లోను ఏ.1-00 భూమి పట్టా గలదు. మాతోపాటు గతంలో 21 మందికి అసైన్డ్ పట్టాలు ఇందిరాగాంధీ హయంలో ఇవ్వడం జరిగిందన్నారు. ఇటీవల కొందరు ఆక్రమణదారులు మేము హైదరాబాదులో ఉండడం చూసి అక్రమంగా కాంపౌండ్ చేసి ఇల్లు నిర్మాణం చేయడం జరిగింది. ఇట్టి విషయంపై క్షేత్రస్థాయిలో విచారణ చేసి , ఆక్రమణదారులపై చర్యలు తీసుకొని నిరుపేదలమైన మాకు న్యాయం చేయగలరని కోరరు.



# శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో అమావాస్య భోజనాలు

- అమావాస్య అన్నదానం మహాభాగ్యం
- సుమారు 400 మంది కి భోజనాలు





మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ (సూర్య): అమావాస్య సందర్భంగా శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో అన్న ప్రసాద కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు400 మంది భక్తులు పాల్గొన్నారు.అమావాస్య రోజు అన్నదానంచేయడం ఎంతో పవిత్రమైంది,అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్ని దానాల అన్నదానం మిన్న అన్ని అన్నారు.అన్న ప్రసాద కార్యక్రమం సందర్భంగా దాతలు శ్రీ తాడూరి మల్లికార్జున చారి ఆధ్వర్యంలో అన్న దాన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో చైర్మన్ కైరం కొండ వీరన్న మాట్లాడుతూ ప్రతినెల అమావాస్య రోజున దాతల సహకారంతో ఇలాంటి అన్నదాన కార్యక్రమం చేయడం జరుగుతుందని తెలిపారు.కార్యదర్శి తౌటం శ్రీను కోశాధికారి వడ్డేపల్లి రాజేందర్, ప్రముఖులు తాడూరి నాగేశ్వరరావు, కృష్ణమూర్తి ,మురళి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగం చిరస్మరణీయం




హసన్ పర్తి, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ (సూర్య). వందేమాతరం 150 వ సంవత్సరం జయంతి ఉత్సవంలో భాగంగా భారత వికాస్ పరిషత్ ఓరుగల్లు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం హనుమకొండ విద్యారణ్యపురిలోని భారతీయ విద్యా భవన్ హైస్కూల్లో విద్యార్థులకు క్యాలెండర్లు పంపిణీ చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలతో పాటు వందేమాతర గేయం పూర్తి పాఠంతో రూపొందించిన లామినేటెడ్ మల్టీకలర్ క్యాలెండర్లను పంపిణీ చేస్తూ భారత వికాస్ పరిషత్ కార్యదర్శి కె సత్యనారాయణ మాట్లాడారు. వందేమాతరం స్ఫూర్తితో ఎంతోమంది తమ ప్రాణాలను త్యాగం చేశారని వారందరూ చిరస్మనీయులన్నారు. పాఠశాల కరస్పాండెంట్ తక్కెళ్ళపల్లి బుచ్చిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో భారత్ వికాస పరిషత్ బీవీపీ జాయింట్ సెక్రటరీ మాడుగుల సంతోష్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించడమే బివిపి లక్ష్యం అన్నారు. అనంతరం బివిపి బాధ్యుడు వివేకానంద ప్రసాద్ మాట్లాడుతూ.. వందేమాతరం పూర్తి గేయాన్ని అన్ని పాఠశాలల్లో విద్యార్థులు విధిగా ఆలపించాలని ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేయడం స్వాగతించాల్సిన పరిణామమన్నారు. ఈ రోజుల్లో విద్యార్థులు వందేమాతరం పూర్తి గేయం తెలియదని అందుకే బీవీపీ తరఫున పూర్తి గేయాన్ని పత్రాల ద్వారా అన్ని పాఠశాలలకు విద్యార్థిని విద్యార్థులకు అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటివరకు హనుమకొండలో సుమారు 4500 మంది విద్యార్థులకు వందేమాతరం పూర్తి గేయం కలర్ పత్రాన్ని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం కన్వీనర్ వి.సి రామారావు, వివేకానంద ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం హనుమకొండలోని ప్రోగ్రెస్ హై స్కూల్, లయోలా హై స్కూల్ విద్యాదరి హై స్కూల్లలో విద్యార్థులకు క్యాలెండర్లను పంపిణీ చేశారు. ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు ఆశిష్ రెడ్డి,సంతోష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సేవలో దూసుకుపోతున్న మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు



కమలాపూర్ ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మాజీ ఎంపీటీసీ మాట్ల వెంకటేశ్వర్లు ప్రజా సేవలో దూసుకుపోతున్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం అతని నైజం. పదవి ఉన్న లేకున్న ప్రజాసేవే ఆయనకు పెద్ద పదవి అంటూ ముందుకు సాగుతున్నారు. ఇటీవల అనారోగ్యం కారణంగా మృతిచెందిన కుటుంబాలకు 50 కిలోల బియ్యాన్ని అందజేసి భరోసా కల్పిస్తున్నారు. సముద్రాల లచ్చమ్మ అనే మహిళా వృద్ధురాలు ఇటీవల అనారోగ్యం తో మృతిచెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ప్రజాప్రతినిధులుగా ఎన్నిక అవడానికి ఎన్నికల్లో డబ్బులు ఖర్చు చేసి గెలిచిన తరువాత ఖర్చు చేసిన డబ్బులను సంపాదించుకునే పనిలో పడుతారు తప్ప అంకిత భావం తో ప్రజలకు సేవ చేయరు. అలాంటిది మాట్ల వెంకటేశ్వర్లు గెలిచిన ఓడిన ఎప్పుడు ప్రజల మధ్యనే తిరుగుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం గొంతెత్తుంటారు. మాట్ల వెంకటేశ్వర్లు సేవ దృకృథం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కురుమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



కమలాపూర్ ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ గ్రామ కురుమ సంఘం నూతన కార్యవర్గం ను ఏకగ్రీవం గా ఎన్నుకున్నట్లు ఆ సంఘం సభ్యులు తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా గొట్టే రమేష్,అధ్యక్షులుగా గొట్టే మహేందర్, ఉపాధ్యక్షులుగా గొట్టే రమేష్, క్యాషియర్ గా దయ్యాల రవి, కార్యదర్శిగా ఎగితే ఐలుకొమురు, డైరెక్టర్లుగా గొట్టే రవి, గొట్టే రాజశేఖర్, ఎగితే సతీష్, దయ్యాల సదానందం, గొట్టే లింగయ్య ఎన్నికయ్యారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ గొట్టే మహేందర్ కృతజ్ఞతలు తెలిపారు. కురుమ కులస్తుల అభివృద్ధి కోసం, ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అందేలా ఈ సంఘం కృషి చేస్తుందని తెలిపారు.

# తీవ్రమైన నీటి కష్టాలను తీర్చిన గూడెప్పాడ్ సర్పంచ్

- నూతన పైప్ లైన్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్న గ్రామ సర్పంచ్
- మహిళా సమాఖ్య భవన్ కు బాత్రూం ఏర్పాటు
- గ్రామ అభివృద్దే నా లక్ష్యం
- గుడెప్పాడ్ సర్పంచి పరికి రమేష్ బాబు



ఆత్మకూరు ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ (సూర్య): హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని గూడెప్పాడ్ గ్రామంలో తీవ్ర నీటి ఎద్దడి ఉండడంతో నూతనంగా ఎన్నికైన గ్రామ పాలకవర్గం అధినేత యువ నేత గ్రామ సర్పంచ్ పరికి రమేష్ బాబు నీటి సమస్యను తీర్చామని ఒక ప్రకటనలో తెలిపారు. సర్పంచ్ రమేష్ బాబు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గ్రామంలోని పద్మశాలి కాలనీ వాసులు ఎన్నో సంవత్సరాలుగా నీటి సమస్య తో చాలా పడుతున్నామని ప్రజలు తన దృష్టికి తీసుకురావడంతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి సహకారంతో సమిష్టి కృషితో గ్రామంలోని పద్మశాలి కాలనీలో ఉన్న నీటి సమస్యనుగుర్తించి తక్షణమే తీర్చామన్నారు. ఇరిగేషన్ అధికారులను పిలిపించి బావిలో ఉన్న వాటర్ ను టెస్టింగ్ ( పరీక్ష) చేయించి పగిలిపోయిన పైపులైను తొలగించి, నూతన పైపులైను వేయించి గత 30 సంవత్సరాల నుండి ఈ సమస్యను ఎవ్వరూ పట్టించకోకపోవడంతో తాను నూతనంగా ఎన్నికైన తరువాత ప్రజా ప్రభుత్వంలో ప్రజల సమస్యలే ముఖ్యమని భావించి గ్రామంలో ఉన్న ప్రధాన సమస్య అయిన నీటి సమస్యను తీర్చడం జరిగిందన్నారు. దీని తోపాటు గ్రామ మహిళా సమాఖ్య సభ్యులు మహిళ సమాఖ్య భవనంకు టాయిలెట్స్ రూము లేక ఇబ్బంది పడుతున్నామని తెలపడంతో వెంటనే టాయిలెట్ నిర్మించామని గ్రామ సర్పంచ్ పరికి రమేష్ బాబు తెలిపారు. గ్రామ సమస్యలను ఒక్కొక్కటిగా పరిశీలించి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని ప్రజలందరూ సహకరించాలని మండలంలోని గూడెప్పాడ్ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దుతానని గ్రామ సర్పంచి పరికి రమేష్ బాబుతెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి ,పంచాయతీ కార్యదర్శి ,వార్డు సభ్యులు చిదిరాల శ్రీనివాసరెడ్డి ,రఘుపతి నరసింహారెడ్డి, రాధాకృష్ణ, రాజిరెడ్డి మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు



నల్లబెల్లి, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ సూర్య, నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫామింగ్ ( జాతీయ ప్రకృతి వ్యవసాయం మిషన్) లో భాగంగా రైతులకు ప్రకృతి వ్యవసాయం గురించి కొండాపూర్ గ్రామములో రైతులకు జిల్లా వ్యవసాయ అధికారి కె.అనురాధ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రసాయనలతో చేస్తున్న వ్యవసాయం వల్ల భూమిలో పోషక విలువలు, నేల సారం తగ్గిపోతుందన్నారు. ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో దిగుబడులు తగ్గి రైతులు నష్టపోవాల్సి వస్తుందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఇది గుర్తించి కొండాపూర్ , గోవిందపూర్ గ్రామాలు సెలక్ట్ చేయడం జరిగిందన్నారు. రైతులను రసాయన వ్యవసాయం నుంచి ప్రకృతి వ్యవసాయం వైపు నడిపించాలని జాతీయ ప్రకృతి వ్యవసాయం మిషన్ ను ప్రారంభించింది అని మరియు రైతులు పకృతి వ్యవసాయం ఎలా చేయాలి,దీనివల్ల లాభాలేంటి, దీనిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు క్షేత్రస్థాయిలో ప్రదర్శన ద్వారా రైతులకు వివరించారు. రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు వెళ్లాలని ఆకాంక్షించారు.అలాగే నల్లబెల్లి ప్రాథమిక సహకార సంఘం ను సందర్శించి యూరియా వివరాలు మరియు స్టాక్ రిజిస్టర్ తనిఖీ చేశారు. అలాగే ఆప్ గురించి వివరాలు డీలర్ ని అడిగి తెలుసుకున్నారు . అక్కడ ఉన్న రైతులతో ఫర్టి లైజర్ ఆప్ గురించి వారి వారి అనుభవాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి రజిత బన్న , ఏఈఓ లు మరియు రైతులు పాల్గొన్నారు.




# జనగామ మున్సిపల్ 5వ వార్డు కౌన్సిలర్ ను సన్మానించిన పిట్టల సతీష్

- 5వ వార్డు కౌన్సిలర్ మిద్దెపాక భాస్కర్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్): జనగామ పట్టణం 5వ వార్డు కౌన్సిలర్ గా గెలిచినటువంటి మిద్దెపాక భాస్కర్ ను మర్యాద పూర్వకంగా కలసి శాలువ తో సత్కరించిన జనగామ కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు పిట్టల సతీష్.అనంతరం 5వార్డు లో గెలిచిన మిద్దెపాక భాస్కర్ మాట్లాడుతూ తనను గెలిపించిన వార్డు ప్రజలను గడప గడపకు తిరుగుతూ మర్యాదపూర్వకంగా కలుస్తూ తనని గెలిపించిన వార్డు యూత్ సభ్యులకు మహిళలకు ప్రతిఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గెలిచినందుకు ఆనందం కాదు మా 5వ వార్డు అభివృద్ధి జరిగినప్పుడే నాకు నిజమైన ఆనందం అని తెలిపారు. విజయోత్సవ ర్యాలీలో వార్డు సభ్యులు చింతకుంట్ల శ్రీనివాస్, ఎండి అయోబ్, లింగాల అనిల్, దుసరి సంపత్, బిర్రు శివ, నిడికొండ మహేష్, బోబాల రాజు, మేడిపల్లి కార్తీక్, కాసాని విజయ్, వంగ మహేష్ వార్డు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద ఉన్న బోరింగ్ ను వెంటనే రిపేరు చేయించాలి..

- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న



కేసముద్రం,ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద శిథిలావస్థలో ఉన్న బోరింగును సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పరిశీలించిన అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిషాల వెంకన్న మాట్లాడుతూ.. తాళ్లపూసపెల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి శనివారం తో పాటు నిత్యం భక్తులు వచ్చి మొక్కలు తీర్చుకొని వెళుతూ ఉంటారనీ,గత కొన్ని ఏండ్లుగ గుడి వద్ద ఉన్న బోరింగ్ పనిచేయక పోవడంతో నీటి కొరత ఏర్పడి భక్తులు ఇబ్బందులు పడుతు న్నారని, తక్షణమే సంబంధిత అధి కారులు ,గ్రామ సర్పంచ్ స్పందించి భక్తుల సౌకర్యార్థం బోరింగ్ కు మరమ్మతులు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి మాద శ్రీనివాస్ ,సిపిఎం పార్టీ వార్డు మెంబర్ తులసి మొక్క రాజశేఖర్ పాల్గొన్నారు.

# బయ్యారంలో ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,ఫిబ్రవరి 17.తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72వ పుట్టిన రోజు వేడుకలు బయ్యారం మండల కేంద్రంలో బస్ స్టాండ్ సెంటర్ లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రచార కార్యదర్శి రేపాకుల వెంకన్న(ఆర్ వీ)కల్వనా సునీల్ నాయక్,గంట రాము,బానోత్ మురళి కృష్ణ,గంగుల సత్యనారాయణ,నీలారపు సంపత్,జర్పుల శ్రీను,కీర్తి ఉదయ్,అంగోత్ శ్రీకాంత్,ఏనుగుల ఐలయ్య,కేస సందీప్,చందు సందీప్,యాకయ్య తదితరులు కేక్ కట్ చేసి నాయకులకు,కార్యకర్తలకు కేకు పంపిణీ చేశారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకుడుగా కీర్తి గణించిన మహోన్నత వ్యక్తి కేసీఆర్ అని,రైతు సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ పాలన కొనసాగిందని, దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపిన మహోన్నత వ్యక్తిగా చరిత్ర సృష్టించిన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు.రామాలయంలో కేసిఆర్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు.

# స్మశానవాటికలో సీసీ రోడ్డు నిర్మాణ

# పనులను పరిశీలించిన సొసైటీ మాజీ చైర్మన్



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,ఫిబ్రవరి 17. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు బయ్యారం మండల కేంద్రంలోనీ స్మశాన వాటికలో సిసి రోడ్లు నిర్మాణం,పూజా కార్యక్రమాల కోసం ఫ్లాట్ ఫామ్ నిర్మాణం,సోలార్ లైట్,మంచినీటి సౌకర్యం తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాట్లు చేస్తామని బయ్యారం సొసైటీ మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి తెలిపారు.మంగళవారం స్మశాన వాటికలో నూతన సీసీ రోడ్ల పనులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. పనులు నాణ్యతతో,వేగంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ కు సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు దశలవారీగా అమలు చేస్తున్నామని లింగమంతుల గుడి నుండి తహాశీల్దార్ కార్యాలయం వరకు,అలాగే వెంకట్రాంపురం వైపు నూతన రోడ్ల నిర్మాణం పూర్తి చేయగా,ఆ పనుల్లో మిగిలిన నిధులు,ఎమ్మెల్యే,ఎంపీ నిధులతో ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు ప్రారంభించినట్లు వివరించారు. స్మశాన వాటికకు వెళ్లే మార్గంలో ప్రజలు వర్షాకాలంలోనూ ఇబ్బందులు లేకుండా వెళ్లాలని,పూజా కార్యక్రమాల కోసం ఫ్లాట్ ఫామ్ నిర్మాణంతో ఆచారాలు సక్రమంగా నిర్వహించుకునే అవకాశం ఉంటుందని,ఎల్ఈడి లైట్ల ద్వారా రాత్రి వేళల్లో భద్రత,వెలుగు సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు. బయ్యారం మండల కేంద్రంలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పనులు ఎమ్మెల్యే,ఎంపీ నిధులతోనే అమలు అవుతోందని,ఇందులో ఎటువంటి సందేహం లేదని స్పష్టం చేశారు. అభివృద్ధి కార్యక్రమాలపై కొంతమంది కావాలని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని,ప్రజలు వాస్తవాలను గ్రహించాలని వారు కోరారు.మండలాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుమల ప్రభాకర్ రెడ్డి,సూరం సుధాకర్ రెడ్డి,తిరుమల చంద్రరెడ్డి, చెరుకుపల్లి నర్సయ్య, వెంకటపతి,నంబూరి మధు,కళింగ రెడ్డి, విరబోయిన సంపత్,పగడాల శ్రీనివాస్,పోతుగంటి సుమన్, తిరుమల సుధాకర్ రెడ్డి,తగిర నిర్మల రెడ్డి,సూరం రవీందర్ రెడ్డి,కాంట్రాక్టర్ నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ముసలమ్మ సన్నిధిలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

కొత్తగూడ ఫిబ్రవరి 17 (మేజర్ న్యూస్ (సూర్య) : కొత్తగూడ మండలం లో తెలంగాణ జాతి పిత, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను కొత్తగూడ మండలంలోని గుంజేడు ముసలమ్మ తల్లి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు.కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, తెలంగాణ ప్రజల కోసం ఆయన నాయకత్వం ఎంతో అవసరమని కోరుకుంటూ నెహ్రూ నాయక్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో పార్టీ కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి, పంపిణీ చేస్తూ పండుగ వాతావరణంలో వేడుకలు జరుపుకున్నారు.?ఈ సందర్భంగా నెహ్రూ నాయక్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత కేసీఆర్ ది ఆయన జన్మదినం సందర్భంగా ముసలమ్మ తల్లి దీవెనలు ఆయనకు ఎల్లవేళలా ఉండాలని ప్రార్థించాం,అని అన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గరాం సర్పంచ్ బానోత్ యకమ్మ పరమేష్. యూత్ ప్రధాన కార్యదర్శి లెంకలపల్లి శ్రీను.సినియర్ నాయకులు పసులు గట్టయ్య. కొనకటి సంపత్. జిమిడి శ్రీను.అవుల రమేష్. వార్డ్ మెంబర్ సిరబోయిన వీరన్న. మాలోత్ భద్రు. .గ్రామ పార్టీ అధ్యక్షులు మాలోత్ వీరన్న బానోత్ రవీందర్. పస్తాం ఎలయ్య. మాలోత్ గణేష్. బండి శివ. బండి రంజిత్. హార్కవత్ విజేందర్.తదితరులు పాలుగోన్నారు,



# మరిపెడలో మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు





మరిపెడ,ఫిబ్రవరి 17,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండలం లో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు మహబూబాబాద్ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆయన కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి కేసిఆర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ప్రభుత్వ,ప్రవేట్ ఆసుపత్రులలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# కోతుల దాడిలో తీవ్రగాయలు



నల్లబెల్లి, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ సూర్య, మండల కేంద్రానికి చెందిన పులి మల్లికాంబ సమ్మయ్య ఇంట్లోకి కోతులు చొరబడటంతో పులి మల్లికాంబ క్రింద పడిపోయారు. చేతికి తీవ్ర గాయం అయింది. వారిని వెంటనే వైద్యుని వద్దకి తీసుకెళ్లారు.కోతుల దాడిలో ఇప్పటికీ పలు సంఘటనల్లో చాలా మందికి గాయాలయ్యాయి అని నల్లబెల్లి ప్రజలు వాపోతున్నారు. అధికారులు చర్యలు తీసుకొని కోతుల భారీ నుండి ప్రజలను కాపాడాలని ప్రజలు వేడుకుంటున్నారు.

# రడం సారయ్య గౌడ్ పార్థివదేహానికి నివాళులు

## -నివాళులు అర్పించిన డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



నర్సంపేట ఫిబ్రవరి 17,సూర్య మేజర్ న్యూస్ : వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామంలో సీనియర్ జర్నలిస్టు, వార్త దిన పత్రిక నర్సంపేట డివిజన్ ఇంచార్జ్ రడం శ్రీనివాస్ గౌడ్ తండ్రి రడం సారయ్య గౌడ్ మరణించగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ మరియు బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ సారయ్య గౌడ్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ జెఏసి దుగ్గొండి మండల చైర్మన్ బండారి ప్రకాష్ ముదిరాజ్, దుగ్గొండి మండల నాయకులు కొలిపాక సుధాకర్, సంకటి రజినీకర్ గౌడ్, కొలిపాక రాజు లతో పాటు దుగ్గొండి మండల బీసీ నాయకులు పాల్గొన్నారు.

# చైర్మన్ పదవిని కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ

## - సంబరాలు చేసుకుంటున్న కార్యకర్తలు
## - కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు



కొడకండ్ల, ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి నియోజకవర్గం పరిధిలోని తొర్రూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికైన సందర్భంగా మంగళవారం కొడకండ్ల మండలం బస్టాండ్ చౌరస్తాలో కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుతూ పార్టీ శ్రేణులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు టిఆర్ఎస్ శ్రేణులు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో అలజడులు సృష్టించి కాంగ్రెస్ పార్టీ ఓడించాలని ఎన్ని కుట్రలు పన్నిన పాలకుర్తి సోమేశ్వర స్వామి ఆశీస్సులతో ధర్మం న్యాయం కాంగ్రెస్ వైపు నుంచి చైర్మన్ వైస్ చైర్మన్ లను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. తొర్రూరు మున్సిపల్ ఎన్నికల్లో కొడకండ్ల మండలం నుండి ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వార్డ్ మెంబర్లు అందరూ యశస్విని రెడ్డి మరియు ఝాన్సీ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య ఆదేశాల మేరకు సమష్టిగా ప్రచారం నిర్వహించి, మండలానికి కేటాయించిన కౌన్సిలర్ వార్డులను గెలిపించడం జరిగిందని ఎందుకు కృషి చేసిన పార్టీ శ్రేణులు అందరికీ పేరుపేరునా అందరికీ సురేష్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన తునం శ్రవణ్ కుమార్ కి, వైస్ చైర్మన్‌గా ఎన్నికైన సోమ రజిని రాజశేఖర్ కి మరియు నూతన మున్సిపల్ పాలకవర్గానికి కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పాలకుర్తి నియోజకవర్గంలో పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి , వరంగల్ ఎంపీ కడియం కావ్య నాయకత్వంలో రాబోయే ఏ ఎన్నికలైనా కొడకండ్లతో పాటు మొత్తం నియోజకవర్గం అంతట కాంగ్రెస్ జెండా ఎగురుతుందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్, కొడకండ్ల పట్టణ అధ్యక్షులు మశ్రం రవీందర్, సర్పంచులు,బానోత్ యాకు నాయక్ , కున్సోత్ యాకు నాయక్ సోనియా నరేష్ నాయక్ ముఖ్య నాయకులు, వెన్నం శ్రీనివాస్ ఐతరాజు రాజు ఏఎంసీ డైరెక్టర్లు, నాగరాజు, వెంకట్ రెడ్డి , వల్లబోజు రమేష్ ఉపసర్పంచులు, వార్డ్ మెంబర్లు, మాజీ సర్పంచ్ మధుసూదన్ యువజన అధ్యక్షులు కొడకండ్ల దూదిమెట్ల యాకేష్ యాదవ్ నాయకులు, మహిళలు భారీ ఎత్తున పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.

# తిరుమలగిరి నూతన చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్ లకు శుభాకాంక్షలు

## - బూర్గుల ఫౌండేషన్ చైర్మన్ విజయ కమలాకర్



కొడకండ్ల ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ (సూర్య): తిరుమలగిరి మున్సిపాలిటీ నూతన చైర్మన్ సంకెపల్లి రఘునందన్ రెడ్డి వైస్ చైర్మన్ గోవిందమ్మ రవీందర్ కౌన్సిలర్ కందుకూరి బాబు నూతన కౌన్సిలర్లను మంగళవారం తిరుమలగిరి పట్టణంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన కొడకండ్ల మండలం మొండ్రాయి గ్రామానికి చెందిన బూర్గుల ఫౌండేషన్ చైర్మన్ విజయ కమలాకర్. నూతనంగా ఎన్నికైన చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా తిరుమలగిరి మున్సిపాలిటీ అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆదర్శవంతమైన పాలన అందించాలని, మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేయాలని బూర్గుల ఫౌండేషన్ చైర్మన్ విజయ కమలాకర్ కోరారు. అనంతరం నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేసిఆర్ పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు దీకొండ వెంకటేశ్వరరావు బొబ్బిలి కనకయ్య పాలెపు నరేష్ బాకీ శ్యాం ప్రసాద్ తండా ఉపేందర్ బూర్గుల యాకయ్య తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ అనుచరులు ఎలక్షన్ క్యాంపెనర్ కందుకూరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలి

## - ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి





మరిపెడ,ఫిబ్రవరి 17,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు,ఆత్మ కమిటీ చైర్మన్ నల్ల సుధాకర్ రెడ్డి అన్నారు.మంగళవారం మరిపెడ మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నుకోబడిన చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి,వైస్ చైర్ పర్సన్ కాలం సునీత రవీందర్ రెడ్డిని శాలువా తో సత్కరించి, బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డా.రామచంద్రనాయక్ సహకారంతో పట్టణ ప్రజలకు మౌలికోసతులు కల్పించి అభివృద్ధిలో ముందుండాలని నిజాయితీతో కూడిన,పారదర్శకమైన పాలన అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ రషీద్,అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవరావు,రవి,పుల్లయ్య, బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు

# రైతు బాంధవుడు కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

## - పంట పొలాలలో వేడుకలు జరిపిన వార్డుమెంబర్లు




నెల్లికుదురు ఫిబ్రవరి17 మేజర్ న్యూస్ (సూర్య) పదేళ్లు పరిపాలించిప్రతి ఒక్క వర్గానికి అభివృద్ధి చేసిఅందరి మనసుగెలుసుకున్న గొప్ప వ్యక్తి కేసీఆర్ అనివార్డు మెంబర్లు ఆకుల జ్యోతిమల్లేష్,యాసం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండలంలోని నైనాల గ్రామంలోవార్డు మెంబర్లుకెసిఆర్ పుట్టినరోజు వేడుకలనుపంట పొలాల మధ్య నిర్వహించి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆవులసాయిమల్లు,జాగిరిబుచ్చాలు,దాసరికుమార్,జాగిరి అనిల్,ఆకుల ప్రవీణ్,జాగిరి మహేందర్, ఆకుల వెంకన్న, పెరుమాండ్ల ప్రశాంత్, రామగిరి కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రుద్రగూడెంలో బాల్య వివాహాల ప్రచారరధం

## - సర్పంచ్ మంద సుజాత రాజిరెడ్డి పెసరు రాణి గోవర్ధన్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ లక్ష్మి

నల్లబెల్లి, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ సూర్య, బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం అన్నారు. మంగళవారం మండలకేంద్రంగా రుద్రగూడెం లో మహిళ శిశు సంక్షేమ శాఖ, జీ=జ (జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ )షేర్ స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో బాల్య వివాహాలు నిర్మూలనపై అవగాహనకు ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని వారు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం బాలికల పుట్టిన తేదీలను మార్చి వివాహాలు చేస్తే సమాచారం అందించాలి అని పిలుపు నిచ్చారు . గ్రామాల్లో నూతనంగా ఎంపికైన సర్పంచులు, బాల్యవివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకుంటే బాల్య వివాహాలను అరికట్టవచ్చు అన్నారు. ఈ కార్యక్రమలో షేర్ స్వచ్ఛంద సంస్థ డిస్ట్రిక్ట్ కో - ఆర్డినేటర్ టీ .శిరీష, ప్రశాంతి, కల్పన గాయత్రి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లుట్లలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు,కేక్ కట్ చేసిన నాయకులు

## - ముఖ్య అతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిట్ల ఉపేందర్ రెడ్డి





లింగాలఘణపూర్ ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ జాతిపిత, తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదిన వేడుకలు జనగామ జిల్లా నెల్లుట్ల గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల రాహుల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చిట్ల ఉపేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా చిట్ల ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్ గారితోనే సాధ్యమని, రానున్న రోజుల్లో ఆయన మళ్ళీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జన్నుతుల సుధీర్ రెడ్డి, సీనియర్ నాయకులు నల్ల లక్ష్మయ్య, నల్ల మైసయ్య, నల్ల లాజర్, మారబోయిన కొమురయ్య, సోమయ్య, రావుల మల్లికార్జున్, లింగమూర్తి, సుధాకర్, వార్డు సభ్యులు వంగ సతీష్, తాండ్ర భారత్, నల్ల విల్సన్, బండారి అశోక్, కత్తి అజయ్, చిటూరి ఎల్లయ్య, నల్ల కుమార్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి ఆజాం, ఎండి రియాజ్, ఎదునూరి నరేష్, బండి రాజు, చిటూరి అమృత్, దామర లక్ష్మణ్, నల్ల సంపత్, నల్ల కమలాకర్, సందీప్ రెడ్డి, కర్ణ, మున్నా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు



బచ్చన్నపేట ఫిబ్రవరి 17మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ రాష్ట్ర సాధకుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోడిగం చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం బచ్చన్నపేటలో ఆయన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష అయిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టిన మహానేత కెసిఆర్ అని అన్నారు. అలాంటి నాయకుడు ఈ జన్మలో తెలంగాణ రాష్ట్రానికి గాని దేశానికి గాని దొరకదని అన్నారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ సాధించి, ప్రజలకు 10 ఏళ్ళ సుభిక్షమైన పాలన అందించిన కెసిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన దేవుళ్లను వేడుకున్నారు. కెసిఆర్ హయంలోనే ప్రతి ఇంటికి సంక్షేమం అబద్ధి ఫలాలు అందాయని అన్నారు. వచ్చేది మన ప్రభుత్వమేనని ఆయన జోస్యం చెప్పారు. కెసిఆర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్క ముందుకు నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆయన ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన పార్టీని మరింత బలోపేతం చేసి, వచ్చే ఎంపీటీసీ,జెడ్పిటిసి,ఎన్నికల ప్రతి గ్రామంలో, మండలంలో గులాబీ జెండాలు ఎగురవేయించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పులిగిల్ల పూర్ణచందర్, బొమ్మెన ఆంజనేయులు, గంధ మల్ల నరేందర్, పందిపెల్లి సిద్ధిరాంరెడ్డి , ఈదులకంటి ప్రతాపరెడ్డి, అజీమ్, తిరుమల్ రెడ్డి, వెంకటయ్య, రమేష్, పుల్లయ్య, మల్లేశం, వేణుగోపాల్, కనకయ్య, కైసర్, అల్వాల ఎల్లయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కెసిఆర్ 72వ జన్మదిన వేడుకలు



శాయంపేట,ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72వ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో మంగళవారం కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం పనులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సాధనలో పట్టు వదలని విక్రమార్కుడిలా పోరాడి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన మహానేత అని కొనియాడారు. ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, యూత్ అధ్యక్షులు మారేపల్లి మోహన్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హనుమకొండ జిల్లా అధ్యక్షులు పొడిశెట్టి గణేష్, నాయకులు దాసి శ్రావణ్ కుమార్, దైనంపల్లి సుమన్, కర్రు ఆది రెడ్డి, రామ్ శెట్టి లక్ష్మారెడ్డి, మారేపల్లి నందం, గాదె రాజేందర్, మేకల వెంకటేశ్వర్లు, చల్ల శ్రీనివాస్ రెడ్డి, పసుల ప్రవీణ్ కుమార్, కోల మచ్చయ్య, రంగు మహేందర్, దైనంపల్లి కరన్ బాబు, మారేపల్లి ప్రభాకర్, ఎండి రాజ్ మహమ్మద్, మేరు గుత్తి కరుణాకర్, దైనంపల్లి సుమన్, ఉప్పు రాజు, జిన్న రాజేందర్, ముంజాల నాగరాజు, దైనంపల్లి అరుంధతి, సామల నాగరాజు, పోతు రమణారెడ్డి, కొమ్ముల శివ, కూతాటి రమేష్, మారెపల్లి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ తొలి ముఖ్యమంత్రికి రైతు బాంధవుడు కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు





## - మండల పార్టీ అధ్యక్షులు సిందే రామోజీ

కొడకండ్ల,ఫిబ్రవరి17మేజర్ న్యూస్(సూర్య) : పదేళ్లు పరిపాలించిప్రతి ఒక్క వర్గానికి అభివృద్ధి చేసిఅందరి మనసుగెలుసుకున్న గొప్ప వ్యక్తి కేసీఆర్ అని మండల పార్టీ అధ్యక్షులు సిందే రామోజీ అన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కారణజన్ముడు. మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా వారకి, సాధించిన రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిన గొప్ప నాయకుడు.కాళేశ్వరంతో అన్నపూర్ణ తెలంగాణ గా మార్చిన అపర మేధావి.మన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కేసీఆర్కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల పార్టీ నాయకులు, బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత మళ్ళీ గెలిసేది సీఎం కేసీఆర్ అని అన్నారు.ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకులు మరియు అందరూ పాల్గొనడం జరిగింది.

# ఈశ్వర్ పార్థీవదేహానికి నివాళులర్పించిన మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు



కేసముద్రం,ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని11వ వార్డు కు చెందిన ప్రముఖ ఫోటో గ్రాఫర్ సందిరి ఈశ్వర్ గుండెపోటుతో మృతి చెందగా విషయం తెలుసుకున్న కేసముద్రం మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు మంగళవారం మృతుడు ఈశ్వర్ పార్థివదేహాన్ని సందర్శించి, పూల మాలవేసి నివాళులర్పిం చారు.అనంతరం వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వరరావు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు.మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు వెంట మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు రఫీ ఖాన్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లం గణేష్ యాదవ్, ఎండి రషీద్ ఖాన్,అల్లం నిరంజన్,తోట అఖిల్, ముజ్జు షేక్, ఎండి నయీం,పిల్లి రమేష్, భూక్య అరుణ్, జల్లెంపల్లి శ్రీను,ఎండి సమీర్, కాట్రేవుల హరి కృష్ణ, ఎండి రియాజ్,ఎండి నూరొద్దిన్, తదితరులు ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కారణజన్ముడు



నర్సంపేట ఫిబ్రవరి 17, సూర్య మేజర్ న్యూస్ : మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా వారకి, సాధించిన రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిన గొప్ప నాయకుడు.కాళేశ్వరంతో అన్నపూర్ణ తెలంగాణ గా మార్చిన అపర మేధావి.మన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కేసీఆర్కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట మాజీ శాసనసభ్యులు ఢ బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత మళ్ళీ గెలిసేది సీఎం కేసీఆర్ అని అన్నారు

# గూడూరులో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు





గూడూరు ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్( సూర్య): మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి తెలంగాణ సాధకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు వేం వెంకట కృష్ణారెడ్డి అధ్యక్షతన మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పండ్ల పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఆప్షన్ సభ్యులు ఎండి కాసిం.సీనియర్ నాయకులు కటార్ సింగ్. జలగం సంపత్ రావు. బానోతు నరసింహ నాయక్. భూక్యా చందర్. కో ఆప్షన్ సభ్యులు ఎండి రహీం .భూక్యా సురేష్ .వల్లుపు శీను. డాక్టర్ వెంకన్న. వెంకన్న .అశోక్. బిఆర్ఎస్ పార్టీ, సర్పంచ్ లు, మాజీ సర్పంచ్లు, తాజా మాజీ బారాస పార్టీ ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

# వరంగల్ లో ఉన్న ఓటు తొర్రూర్‌లో ఎలా చెల్లుతుంది

- సీఎం రేవంత్ రెడ్డి కుట్రపూరిత రాజకీయాలు
- చైర్మన్ పదవి దక్కించుకోవాలని కాంగ్రెస్ దుర్మార్గమైన ఆలోచన
- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర
- పార్టీని వీడకుండా పోరాడిన కార్యకర్తలకు ధన్యవాదాలు
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



దేవరుప్పుల ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ మున్సిపాలిటీ చైర్మన్ ను కైవసం చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి కుట్రపూరిత రాజకీయాలు పన్నుతున్నారని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. మంగళవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాజీ ఎంపీ మాలోతు కవితతో కలిసి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పత్రికా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. తొర్రురు మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఏడుగురు అభ్యర్థులు గెలిస్తే బీఆర్ఎస్ తొమ్మిది మంది అభ్యర్థులు గెలిచారని ఎలాగగైనా తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ కాంగ్రెస్ కైవసం చేసుకోవాలని దుర్మార్గమైన ఆలోచనలతో కాంగ్రెస్ పార్టీ అరాచకాలు బయటపడ్డాయని ఎక్స్‌ఆఫీషియో ఓటు ఎమ్మెల్యేకు ఉన్నా ఎంపీ కడియం కావ్యకు లేదని వరంగల్ లో ఓటు నమోదు చేసుకుందని కానీ సిఎం రేవంత్ రెడ్డి కుట్రలో భాగంగా తొర్రురు మున్సిపాలిటీ ఎలాగైనా కాంగ్రెస్ కైవసం చేసుకోవాలని కడియం కావ్యను ఇక్కడికి రప్పించారని అందుకు ఒక పద్ధతి ఉందని కావ్య ఓటు మార్చుకోవాలంటే నెల రోజుల ముందే మార్చుకోవాలి కానీ ఒక దుర్బుద్ధితో బీఆర్ఎస్ పార్టీని అవమాన పరచిందదని కానీ వాస్తవంగా గెలిచింది బీఆర్ఎస్ పార్టీనేనని కార్యకర్తలంతా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాటకు కట్టుబడి ఉండి బీఆర్ఎస్ పార్టీని వీడకుండా పోరాడారని వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. కడియం కావ్యకు వరంగల్ లో ఉన్న ఓటు తొర్రురులో ఎలా చెల్లుతుందో కోర్టు ద్వారానే తెలుసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, బబ్బూరి శ్రీకాంత్ గౌడ్, మాజీ జీసీసీ చైర్మన్ ధరావత్ గాంధీ నాయక్, పాలకుర్తి మాజీ జెడ్పిటిసి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షకార్యదర్శులు తీగల దయాకర్, చింత రవి, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంసింగ్, మండల అధికార ప్రతినిధి సుడిగేల హనుమంతు మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ నాయకులు కూతాటి నరసింహులు మండల యూత్ అధ్యక్షుడు నవీన్ నాయక్ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు యువజన నాయకులు సోషల్ మీడియా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు



కొత్తగూడ, ఫిబ్రవరి 17, (మేజర్ న్యూస్ (సూర్య,) నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫామింగ్ ( జాతీయ ప్రకృతి వ్యవసాయం మిషన్) లో భాగంగా రైతులకు ప్రకృతి వ్యవసాయం గురించి మండలం లోని పోగుళ్ళపల్లి గ్రామంలో రైతు వేదిక లో రైతులకు, మహిళా సంఘం గ్రూపులకు మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్ కుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయఅధికారిమాట్లాడుతూ రసాయనలతో చేస్తున్న వ్యవసాయం వల్ల భూమిలో పోషక విలువలు, నేల సారం తగ్గిపోతుందన్నారు. ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో దిగుబడులు తగ్గి రైతులు నష్టపోవాల్సి వస్తుందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఇది గుర్తించి రైతులను రసాయన వ్యవసాయం నుంచి ప్రకృతి వ్యవసాయం వైపు నడిపించాలని జాతీయ ప్రకృతి వ్యవసాయం మిషన్ ను ప్రారంభించిందని రైతులు పకృతి వ్యవసాయం ఎలా చేయాలి,దీనివల్ల లాభాలేంటి, దీనిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు క్షేత్రస్థాయిలో ప్రదర్శన ద్వారా రైతులకు వివరించారు. రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు వెళ్లాలని ఆకాంక్షించారు.అలాగే రసాయన ఎరువులు పురుగుమందుల వినియోగం తగ్గించి సహజ ఎరువులు కాషాయాలు వంటి వాటిని గ్రామంలోనే తయారు చేసుకుని రైతులు తక్కువ పెట్టుబడి తో పాటు భూమి యొక్క ఆరోగ్యానికి మంచి జరుగుతుందని సేంద్రియ ఎరువు తయారు చేయడానికి మహిళా సంఘం వారికి అవకాశం కల్పించడం జరుగుతుందనీ అన్నారు. ఈకార్యక్రమంలోమొండ్రాయిగూడెం గ్రామ సర్పంచ్ వంక రామయ్య,ఈ క సాంబయ్య, ఆవుల యాకయ్య,భూక్య పూల్ సింగ్, పోగుళ్ళపల్లి, మొండ్రాయిగూడెం, రైతులు ఎస్ హెచ్ జి గ్రూప్ లీడర్స్, ఏఈఓ యశ్వంత్ పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్ కుటుంబానికి రూ.39 వేల ఆర్థిక సహాయం



ఆత్మకూరు ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ సూర్య) : ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ నాగారపు సురేష్ ఇటీవల మృతి చెందడంతో, తోటి ఆటో డ్రైవర్లు మానవత్వాన్ని చాటుకున్నారు. శ్రీ చెన్నకేశవ స్వామి ఆటో యూనియన్ సభ్యులు అందరూ కలిసి మృతుని కుటుంబానికి రూ.39 వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపద సమయంలో ఒకరికొకరు అండగా నిలవడమే మా యూనియన్ లక్ష్యమని వారు పేర్కొన్నారు.

# సర్పంచ్‌లకు శిక్షణ కార్యక్రమం




ఖానాపూరం ఫిబ్రవరి 17, సూర్య మేజర్ న్యూస్ : గంగాదేవిపల్లి వేదికగా గ్రామపంచాయతీ సర్పంచుల ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న సర్పంచ్ దాసరి రమేష్ గంగాదేవిపల్లి వేదికగా ఖానాపురం, నర్సంపేట, దుగ్గొండి, రాయపర్తి మండలాలకు చెందిన సర్పంచ్లకు శిక్షణ తరగతుల సమావేశాన్నీ ప్రభుత్వం ఏర్పాటు చేయగా.. సర్పంచ్ల అవగాహన సదస్సులో ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్ మాట్లాడుతూ గ్రామంలో మనతోనే మార్పు రావాలని గ్రామస్తులందరినీ నమ్మకంతో, ఐక్యమత్యంతో ముందుకు నడిపించాలని అన్నారు. నూతన సర్పంచుల ముందు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దాన్ని ప్రధాన కర్తవ్యం గా భావించి గ్రామంలో అందరికీ ఆదర్శంగా నిలవాలని సూచించారు. గ్రామ వేదికగా ఆర్థిక వనరులు సమకూరేల కొత్త ఆలోచనలకు ఆవిష్కృతం చేయాలని దీనికి గ్రామస్తుల సహకారం తీసుకోవాలని అన్నారు

# తెలంగాణ ఆత్మగౌరవానికి కేసీఆర్ ప్రతీక

## - మాజీ జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 17(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మండల సురేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుధీర్ కుమార్ మాట్లాడుతూ, కేసీఆర్ కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. రాష్ట్ర సాధనలో ఆయన పోషించిన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించి దేశంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్కుల అనిత రమేష్, గట్లనర్సింగాపూర్ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ కుమార్, మాజీ ఎంపిటిసి అప్పని పద్మ బిక్షపతి, నాయకులు మారుపాటి మహేందర్ రెడ్డి, ఎల్తూరి ప్రభాకర్, దార్న శ్రీనివాస్, మాదుగుల అశోక్, ఎల్తూరి ప్రేమ్ రాజ్, చాంద్ పాషా, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటీసీలు పాల్గొన్నారు.

# తొర్రుర్ మున్సిపాలిటీ ప్రజలు ప్రజా పాలనకే మద్దతు పలికారు

- డ్రా పద్ధతిలో కూడా చైర్మన్ వైస్ చైర్మన్ పదవులు దక్కించుకున్న కాంగ్రెస్
- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు
- సంబరాలు జరుపుకున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



దేవరుప్పుల ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రురు మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్న సందర్భంగా దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ ఆధ్వర్యంలో జనగామ - సూర్యాపేట ప్రధాన రహదారి చౌరస్తా ప్రాంగణంలో టపాసులు పేల్చి సంబురాలు జరుపుకున్న దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఈ సందర్భంగా నల్ల శ్రీరాములు మాట్లాడుతూ తొర్రుర్ మున్సిపల్ చైర్మన్ పదవిని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్నందుకు ఎమ్మెల్యే యశస్విని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని, తొర్రురు ప్రజలు ప్రజా పాలనకే మద్దతు పలికారని, డ్రా తీసినా కూడా కాంగ్రెస్ పార్టీకే మొగ్గుచూపి దైవం కూడా మాకు అండగా నిలిచిందని, ఇక్కడున్న మాజీ మంత్రి గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన కార్యకర్తలు తీసుకెళ్లి ఎంపిపి పదవిని వారి అభ్యర్థికి కట్టబెట్టిన సందర్భాలున్నాయని, ఇప్పుడు మాకు న్యాయం అండగా నిలబడిందని, అహర్నిశలు కష్టపడి కాంగ్రెస్ పార్టీని గెలిపించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు భూక్య సజ్జన్ నాయక్ కాడబోయిన గణేష్ గులాం రసూల్ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్ ప్రజా ప్రతినిధులు నల్లకుంట తండా సర్పంచ్ బానోతు మహేందర్ నాయక్ మండల నాయకులు బోనగిరి యాకస్వామి మహ్మద్ జాకిర్ రెడ్డిరాజుల రమేష్ వరకేల రతన్ దౌపాటి రవి అనిల్ చంద్రశేఖర్ రాజేందర్ మండల నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## పామ్ ఆయిల్ సాగుపై రైతులకు అవగాహన



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 17(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండల కేంద్రంలో ముల్కనూర్ కో-ఆపరేటివ్ రూరల్ క్రెడిట్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో పామ్ ఆయిల్ సాగుపై రైతులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యానవన, వ్యవసాయ శాఖల అధికారులు ప్రభుత్వ సబ్సిడీలు, శాస్త్రీయ సాగు పద్ధతులపై వివరించారు. దేశంలో పామ్ ఆయిల్ డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో రైతులు ఈ పంటను విస్తరించాలని సూచించారు. జైన్ ఇరిగేషన్ ప్రతినిధులు డ్రిప్ ఇరిగేషన్, ఫెర్టిగేషన్ ప్రయోజనాలను వివరించారు. ఆయిల్ ఫెడరేషన్ అధికారులు కొనుగోలు, చెల్లింపు విధానంపై స్పష్టత ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, హనుమకొండ జిల్లా ఉద్యానవన, సెరికల్చర్ అధికారిని అనసూయ, వరంగల్ జిల్లా ఉద్యానవన అధికారి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, ఏడీఏ ఆది రెడ్డి, ఆయిల్ ఫెడరేషన్ జిల్లా మేనేజర్ శంకర్, మండల వ్యవసాయ అధికారిని పద్మ, రైతులు పాల్గొన్నారు.

## అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం

– దేవరుప్పుల మండల వాసవి ఆర్యవైశ్య సంఘం



దేవరుప్పుల ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల కేంద్రంలో మంగళవారం శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్న వికరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల కన్న అన్న ప్రసాద వితరణ గొప్పదని అన్నారు. పది మందికి అన్నప్రసాద వితరణ చేయడం వల్ల పుణ్యం కలుగుతుందని ఆర్యవైశ్యుల సహకారంతో ప్రతి అమావాస్యకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు ఇరుకుల శ్రీనివాస్ యామ సంతోష్ వనమాల శ్రీనివాస్ సురేష్ బెలిదే నర్సయ్య బుక్క శ్రీధర్ శ్రీరంగం నర్సయ్య సందీప్ పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



సంగెం, ఫిబ్రవరి 17 (మేజర్ న్యూస్ సూర్య) : తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ వాయువులు ప్రసాదించిన శేఖరుడు. కాళేశ్వర గంగను దివి నుంచి భువికి దించిన అపర భగీరథుడు.. తెలంగాణ కోటి ఎకరాల మాగానిగా మార్చిన రైతు బాంధవుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72వ పుట్టినరోజు వేడుకలు మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకుడుగా కీర్తి గనించిన మహోన్నత వ్యక్తి కెసిఆర్ అని, ప్రజా రైతు సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ పాలన కొనసాగిందని, దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపిన మహోన్నత వ్యక్తిగా చరిత్ర సృష్టించిన వ్యక్తి కెసిఆర్ అని అన్నారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు పెండ్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ ఈ మట్టి బిడ్డ కావడం గర్వకారణం అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన కారణజన్ముడు కెసిఆర్ అని అన్నారు. రైతు బంధు, భీమా పథకాలు దేశానికి ఆదర్శమన్నారు. తెలంగాణ ప్రజలు ఆత్మగౌరవంతో బ్రతికేలా కేసీఆర్ కృషి చేశారని అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా ఉంచాలని మళ్లీ తెలంగాణలో కేసీఆర్ నాయకత్వం కావాలని కోరుకుంటున్నారని రాబోయే కాలంలో మళ్ళీ తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ సీఎం అవుతారని అన్నారు. కెసిఆర్ అంటే కారణజన్ముడుగా. చిరస్మరణీయుడుగా ప్రజల తల రాతలను మార్చే మహనీయుడుగా నిండు నూరేళ్లు వర్ధిల్లాలి అంటూ కేసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## అమావాస్య సందర్భంగా కాలబైరవ ప్రత్యేక పూజలు





జనగామ జిల్లా,సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ ): జనగాం జిల్లా సాయి నగర్‌లోని కాలభైరవ దేవస్థానంలో అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా, స్వామివారికి కూష్మాండ ద్వీప దర్శనం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని స్వామివారి సేవలో పాల్గొన్నారు. కూష్మాండ ద్వీప దర్శనం అనంతరం స్వామివారి ఆశీర్వాదంతో సాయి నగర్ కాలనీ వాసులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమంలో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు భక్తులందరూ అన్నప్రసాదాన్ని స్వీకరించినరు. ఈ కార్యక్రమం సాయి నగర్ కాలనీవాసుల ఐక్యతను, భక్తి భావాన్ని చాటిందని భక్తులు అభిప్రాయపడ్డారు.అమావాస్య పర్వదినం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడింది. కాలభైరవ స్వామివారి కృపతో తమ కుటుంబాల్లో శాంతి, సుఖసంతోషాలు నిలవాలని భక్తులు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు సమిష్టిగా పాల్గొని అన్నప్రసాద కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వాహనాలు బహిరంగం వేలం పాట



నర్సంపేట ఫిబ్రవరి 17, సూర్య మేజర్ న్యూస్ : నర్సంపేట ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆధ్వర్యంలో వరంగల్ రూరల్ అధికారి అరుణ్ ఆదేశాల మేరకు ఏఈఎస్ మురళిధర్ సమక్షంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నర్సంపేటలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనముల బహిరంగ వేలం నిర్వహించబడుతుంది. కావున ఈవేలం పాటలో పాల్గొనదలచిన వారు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నర్సంపేటలో ఉదయం 9 గంటలకు హాజరు కావలసి ఉంటుంది అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము. ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు .

# జేఈఈ మెయన్ 2026 ఫలితాలలో మోషన్ కాలేజీ విద్యార్థుల ప్రభంజనం



హసన్ పర్తి, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ (సూర్య). ఫిబ్రవరి 16న విడుదలైన జేఈఈ మెయిన్ 2026 ఫలితాలలో హన్మకొండ మోషన్ జూనియర్ కాలేజీ (కోటా, రాజస్థాన్) విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించారని మోషన్ జూనియర్ కళాశాల చైర్మన్ శ్రీ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మంగళవారం తెలిపారు. సిహెచ్. దేవాన్ష్ 99.25 పర్సెంటైల్ (260310107667),బిట్ల హాసిని 96 పర్సంటైల్ (260310072064),పలికా శ్రీవర్ధిత 92.28 పర్సంటైల్ (260310306294),అక్కెనపెల్లి నిహారిక 91.62 పర్సంటైల్ (260310161531), ఇమ్మడి శరణ్య 90.84 పర్సంటైల్ (260310048868),చిరుమళ్ల భార్గవి 90.47 పర్సంటైల్ (260310577200) సాధించినట్లు తెలిపారు. ఈ విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారని మోషన్ కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ.. కోటా రాజస్థాన్ మోషన్ హెడ్ సెంటర్ నుండి వచ్చిన కోటా సీనియర్ ఫాకల్టీ, కోటా మెటీరియల్, కోటా ప్రోగ్రాం వల్లనే ఈ ఫలితాలు సాధ్యమైనట్లు తెలిపారు. ఈ అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, ఈ విజయానికి అంకితభావంతో కృషి చేసిన అధ్యాపకులకు , ప్రిన్సిపాల్, తల్లిదండ్రులకు శ్రేయోభిలాషులకు ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మోషన్ కాలేజీ డైరెక్టర్ పెరుమాండ్ల అనిల్ గౌడ్, ప్రిన్సిపాల్ ముత్యాల సురేష్, హన్మకొండ బ్రాంచ్ హెడ్ మారపెల్లి సమ్మయ్య, కోటా అధ్యాపకులు అనూప్ కుమార్, సురేందర్ సాహు, మిథున్, ప్రదీప్ పాఠక్, ఇంటర్ ఫాకల్టీ శ్రీనివాస్ రెడ్డి, సరోత్తం రెడ్డి, లడేగే రమేష్ కాలేజీ సిబ్బంది శనిగరపు సుమన్, తాళ్లపెల్లి రమేష్ గౌడ్, మండల రాజు, లక్ష్మణ్, అరుణ, ఉమ, స్పందన, మధు, కడారి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు రిజిస్ట్రేషన్ త్వరగా పూర్తి చేయాలి

## - జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని






తరిగొప్పుల ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ సూర్య ఎరువుల రికార్డులు పారదర్శకంగా ఉండాలని జనగామ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని అన్నారు మంగళవారం రోజున తరిగొప్పుల మండల కేంద్రంలోని హెచ్ ఏ సి ఏ 1, హెచ్ఎసిఏ 2 ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి ఏ రికార్డులను పరిశీలిస్తూ ఉన్న ఎరువులు వాస్తవంగా ఉన్నయా లేదా విషయాన్ని కులం కుశంగా పరిశీలిస్తూ ఎరువులను తో పాటు స్టాకు రిజిస్టర్ ను పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూ రైతుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను రైతులందరికీ త్వరగా పూర్తిచేసేలాగా సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు చర్యలను చేపట్టాలని అధికారులకు సలహాలు సూచనలు అందిస్తూ దానివల్ల వచ్చే ఉపయోగాల గురించి రైతులకు అవగాహన కల్పించాలని వారు సూచించారు నేటి నుంచి 25,02,2026 వరకు మండలంలోని వివిధ గ్రామాలలో వేదికలను ఏర్పాటు చేసి రైతులందరికీ రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసుకోనే విధంగా రైతులను అవగాహన కల్పించాలని వారు సూచించారు దీనికోసం పట్టాదారు పాసుబుక్కు ఆధార్ కార్డు ఆధార్ కార్డుకు అనుసంధానం చేయబడిన మొబైల్ నెంబర్ ను తీసుకొని ఆయా గ్రామాల వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని వారు సూచించారు.

## పోటీ పరీక్షల పుస్తకాలతో యువతకు చేయూత



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 17 (మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి గ్రామ సర్పంచ్ మాచర్ల కుమారస్వామి ఇచ్చిన డొనేట్ ఏ బుక్ - బిల్డ్ ఏ ఫ్యూచర్ నినాదానికి గ్రామ వాసుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన, ప్రస్తుతం ధర్మసాగర్ ప్రభుత్వ కళాశాలలో జూనియర్ లెక్చరర్‌గా పనిచేస్తున్న సాతురి ప్రభాకర్ మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ చరిత్ర, పోలీస్ కాంపిటీటివ్ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను విరాళంగా అందజేశారు. గ్రామ యువత పోటీ పరీక్షల్లో రాణించాలనే ఉద్దేశంతో ఈ పుస్తకాలను అందజేసినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని సర్పంచ్ కుమారస్వామి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శనిగరం ఐలయ్య, వార్డు సభ్యుడు బొల్లంపల్లి శ్యామ్, ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎలుకపల్లి శ్రీనివాస్, పచ్చునూరి సునీల్, ఎలుకపల్లి రామారావు పాల్గొన్నారు.

## హసన్పర్తిలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



హసన్ పర్తి, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ (సూర్య). భారత రాష్ట్ర సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చేంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు మంగళవారం హసన్పర్తిలో ఘనంగా జరిగాయి. సందర్భంగా ఆత్మ జిల్లా చైర్మన్ కందుకూరి చంద్రమోహన్, 66వ డివిజన్ ఉపాధ్యక్షులు ఇమ్మడి రాజేందర్లు కేక్ కట్ చేసి కెసిఆర్ జన్మదిన వేడుకలు ఎంతో వైభవంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గరిగె మోరళి, మేకల శోభన్, పెద్దమ్మ శ్రీనివాస్, నలిగేటి సాంబయ్య, పోతరాజు స్వామి, గౌరిశెట్టి కృష్ణమూర్తి, ఆరెపల్లి శ్రావణ్, తలకొక్కుల మల్లయ్య, దాసరి నరేష్, శీలం గణేష్, నెదునూరి సుమన్, నెదునూరి పవన్, మట్టెడ ప్రమోద, నెదునూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు గోదావరిలో పడి వ్యక్తి మృతి



మంగపేట, ఫిబ్రవరి 17, సూర్య (మేజర్ న్యూస్ ):ప్రమాదవశాత్తు గోదావరిలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన మంగపేట మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్ ఐ టివిఆర్ సూరి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన జాన రవి ( 45) ఈ నెల 15వ తేదీన మహా శివరాత్రి పండుగ సందర్భంగా గోదావరి స్నానంకి వెళ్లి ఇంటికి రాకపోవడంతో అతని ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు వెతుకుతుండగా మంగళవారం ఉదయం సుమారు 7 గంటల ప్రాంతంలో గోదావరి ఇంటెక్ వెల్ సమీపంలో మృతదేహం కనిపించినట్టు మృతుడి అన్న శేఖర్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పంచనామా నిర్వహించినట్టు ఎస్ ఐ తెలిపారు.